సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 3 మార్చి 2024 : పేజీలు 13

## నగరాభివృద్ధి

# మన చేతుల్లోనే ఉంది

### ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నగరాభివృాఎద్ధి మన చేతుల్లోనే ఉందని, రానున్న రోజుల్లో మౌనిక వసతుల కల్పనకు మరిన్ని నిధులు కేటాయిస్తూ కుత్బుల్లాపూర్ లోని అన్ని ప్రాంతాలను వేగవంతంగా అభివృాఎద్ధి చేస్తామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. శనివారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ లో దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన సిసి రోడ్డు, మంజీరా పైప్ లైన్ పనులను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నూతన భవన నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న పనులకు స్థానిక మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌లతో కలిసి మిగతా 2లో

## రాంనగర్‌లో ఎమ్మెల్యే

# పాద యాత్ర



ముషీరాబాద్ మేజర్ న్యూస్ ముషీరాబాద్ నియోజక వర్గం లోని రామ్ నగర్ డివిజన్ రిసల గడ్డలో కలుషితం మంచినీరు మరియు డ్రైనేజ్ సమస్యలపై సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్‌పాదయాత్ర నిర్వహించారు. బస్తివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే గారికి స్థానికులు వివరించారు. బస్తీ వాసులు ఎదుర్కొంటున్న కలుషిత మంచినీరు మరియు డ్రైనేజ్ సమస్యలు మరియు చెట్ల తొలగింపు సమస్యలపై సంబంధిత అధికారులను తొందరగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ , మిగతా 2లో

## రంగాధాముని చెరువు ఐడియల్ సుందరీకరణ పనులు

# త్వరితగతిన పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రంగధా ముని చెరువు ఐడియల్ సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కూకట్ పల్లి నియోజక ర్గం శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణారావు అధికారులకు సూచించారు. శనివారం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు రంగదాముని చెరువు పనులను అన్ని విభాగాల అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇప్పటికే ఈ చెరువు అభివృాఎద్ధి కొరకు 19 కోట్లు కేటాయిం చామని చెరువు చుట్టూ ప్రజలకు ఉపయోగ పడే విధంగా వాకి ట్రాక్, పార్క్ తో పాటు విద్యుత్ దీపాలతో సుందరీక రణ చేసేం దుకు ప్రణాళిక చేశామని తెలిపారు. ఇప్ప టికే సగం పనులు పూర్తి చేశాం అని అన్నా రు. అలాగే మిగతా పనులు త్వరగా పూర్తి చేయాలని సంబం ధిత అధికారులు కు ఆ దేశాలు జారీ చేశారు. ఏమైనా ఇబ్బం ది ఉంటే తనకు తెలపాలని కోరారు మిగతా 2లో



## అభివృద్ధి పనులను ప్రారంభించున్న పొన్నం

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఈనెల 4,5 తేదిల్లో హైదరాబాద్ నగరంలోని పలు నియోజకవర్గాల్లో రాష్ట్ర జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా రూ.55కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు,అందుకు సమన్వయంతో పనిచేసి,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోగల వీడియో కాన్ఫరెన్స హాల్‌లో సికింద్రాబాద్ కంటోన్మెంట్,ఖైర తాబాద్,సనత్‌నగర్,గోషామహల్,ముషీరాబాద్, కార్వాన్,చంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గాల్లో రూ.55.10కోట్ల వ్యయంతో చేపట్టిన బి.సి.వెల్ఫేర ఏడ్యుకేషన్, వైద్య, ఏస్సీ వెల్ఫేర్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖలకు చెందిన మిగతా 2లో

# భోజనప్రియులకోసం సరికొత్త రుచులు : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భోజనప్రియుల కోసం సరికొత్త రుచులను అందించేందుకు వికే ధాత్రి వారేవా కిచెన్ శ్రీకారం చుట్టిందని, వినియోగదారులకు కావాల్సిన పలు రకాల రుచులను అందించేందుకు ఇప్పుడు మన ప్రాంతంలో వికే ధాత్రి వారేవా కిచెన్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ డాలర్ హిల్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వికే ధాత్రి వారేవా కిచెన్ ను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 11 వ డివిజన్ కార్పొరేటర్ రవి కిరణ్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యజమానులు స్వామి, శిరీషా, లక్ష్మి వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గోకరాజు రంగరాజు కాలేజ్ రోడ్ వద్ద పాత పెద్దమ్మ తల్లి ఆలయంలో శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 30వ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ కోలన్ మీన సునీల్ రెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి స్ప్రింగ్ విల్లే కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ శివ నందీశ్వర గణపతి సుబ్రహ్మణ్య సాయినాథ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా



డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, స్ప్రింగ్ విల్లే కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి హెూమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ మల్లాంపెట్ లో మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ నివాసంలో శనివారం నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వారి హోమము, వ్రతంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, మహేందర్ యాదవ్, భారత్ కుమార్, సాయి యాదవ్, సీనియర్ నాయకులు కుంటి నాగరాజు, విష్ణు వర్ధన్ రెడ్డి, మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, నాయకులు శ్రీశైలం యాదవ్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో మాస్టర్‌పీస్ ఇండియాస్ బిగ్గెస్ట్ గ్లోబల్ బఫెట్

### ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొని ప్రారంభించారు.



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కలినరీ ప్రపంచంలో ట్రయల్బ్లేజర్ గా ఖ్యాతి గడించిన మాస్టర్పీస్, ఉత్సాహపూరితమైన హైదరాబాద్ నగరంలో తమ సరికొత్త కలినరీ మాస్టర్ పీస్ మాస్టర్పీస్ ఇండియాస్ బిగ్గెస్ట్ గ్లోబల్ బఫెట్‌ని సగర్వంగా శనివారం ప్రారంభించింది. గచ్చిబౌలి ప్రెస్టన్ ప్రైమ్ మాల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మాస్టర్పీస్ ఇండియాస్ బిగ్గెస్ట్ గ్లోబల్ బఫెట్‌ని రాష్ట్ర చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ఫుడ్ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ సూర్యదేవరతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిధులకు నాణ్యమైన,రుచికరమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. 30,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 500+ అతిథులకు వసతి కల్పిస్తున్న ఈ వంటల స్వర్గధామం సరిహద్దులను దాటి, ప్రపంచ వంటకాల యొక్క మహోన్నత రుచులను వేడుక జరుపుకునే అసమానమైన భోజన అనుభవాన్ని అందిస్తుంది.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిం చాల ని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. డివి జన్ పరిధిలోని చైతన్యనగర్‌లో జరుగుతున్న కాలనీ సంక్షేమ సంఘం భవన నిర్మాణం పనులను ఆయన శనివారం పర్యవేక్షించారు. కార్యక్రమంలో కాలనీ మాజీ అద్యక్షులు భూపాల్‌రెడ్డి, బిజెవైఎం సెక్రటరీ పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించున్న పొన్నం

**మొదటి పేజి తరువాయి :** అభివృద్ధి పనులను రాష్ట్ర బి.సి. సంక్షేమ,రవాణా శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా మార్చి,4,5 తేదిల్లో ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఏమ్మెల్యే, ఏమ్మెల్సీ,మేయర్,డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లను ఆహ్వానించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంవద్ద బ్యానర్లు,ఫ్లెక్సీలు పెట్టాలని, తాగునీరు, టెంట్లు,కుర్చీలు ఏర్పాటు చేయాలని, సానిటేషన పనులు చేపట్టాలని,కార్యక్రమ సమయంలో నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణితోపాటు జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు జి. ఆశన్న,యాదయ్య,షఫిమియా,సి.పి.ఓ.డా. సురేందర్, ఆర్డీవో,తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్‌లో ఎమ్మెల్యే పాద యాత్ర

**మొదటి పేజి తరువాయి :** బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జయసింహ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శంకర ముదిరాజ్, అల్లంధార్ హుస్సేన్, ముదిగొండ మురళి, సయ్యద్ ఇలా హుస్సేన్, కేశవురం అరుణ్, డేవిడ్ రాజ్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, సయ్యద్ ఇర్ఫాన్ హుస్సేన్, సయ్యద్ ఖాసిమ్ హుస్సేన్, అదునాన్, పోస్టర్ శ్రీనివాస్, అయూబ్, పైల్వాన్, అధికారులు వాటర్ వర్క్స్ డీజీఎం మోహన్ రాజ్, ఏ ఎం ఓ హెచ్ మైత్రి, మేనేజర్ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధి మన చేతుల్లోనే ఉంది

**మొదటి పేజి తరువాయి :** ఎమ్మెల్యే కేపీ వివేకానంద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వస్తువులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 99 లక్షల వ్యయంతో విజయ దుర్గ కాలనీ జిపిఆర్ లేఅవుట్ లో సీసీ రోడ్, 62లక్షల వ్యయంతో హెచ్ఎండబ్ల్యుఎస్ మంజీర వాటర్ పైప్ లైన్, 18లక్షల వ్యయంతో సింహపురి కాలనీ మెయిన్ రోడ్ గల టైల్కో నుండి సూర్య రెసిడెన్స్ వరకు సీసీ రోడ్, 47లక్షల వ్యయంతో రుద్ర కుటీర్ నుండి ప్లాట్ నె.20 రాయల్ విలేజ్, లోహిత అపార్ట్మెంట్స్ వెనుకాల వరకు సీసీ రోడ్, 26లక్షల వ్యయంతో ఎస్విఎల్ఎన్ అపార్ట్మెంట్స్ నుండి సుమన్ నిలయం వరకు అలాగే సాయి ఎలైట్ రెసిడెన్సీ నుండి ప్లాట్ నె.4, 5 నుండి శ్రీ చైతన్య రెయిన్ బో క్యాంపస్ కాంపౌండ్ వాల్ వరకు సీసీ రోడ్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు చెవుట్టనున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామకృష్ణారావు, దుందిగల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నిజాంపేట్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మజ్లిస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః మజ్లీస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కార్వాన్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌వెళ్ళి పార్టీ కార్యకర్తలు,నాయకులు, కార్పొరేటర్లతోకల్సి పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం అందరికి మిఠాయిలను పంపిణీ చేశారు.

## రంగాధాముని చెరువు ఐడియల్ సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**మొదటి పేజి తరువాయి :** అంతే కానీ పనుల్లో జాప్యం చేయొద్దు అని సూచించారు. తనను మూడోసారి అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి ఇబ్బందీ కలగకుండా ప్రతి నిత్యం అందుబాటులో ఉంటా అని అన్నారు. కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, హెచ్ఎండిఏ , రెవెన్యూ, జిహెచ్ఎంసి, ఇరిగేషన్ , టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు...

# ప్రైవేటు ఆసుపత్రులు రోగుల హక్కులను కాపాడాలి

## లింగనిర్ధారిత పరీక్షలు చేస్తే కఠిన చర్యలు: జిల్లా వైద్య ఆరోగ్యశాఖా అధికారి డా.జె.వెంకటి





హైదరాబాద్, మేజర్ న్యూస్ :హైదరాబాద్ జిల్లా పరిధిలోని ప్రైవేట్ఆసుపత్రులు రోగుల హక్కులను పరిరక్షించాలని,రోగుల పట్ల మానవీయ కోణంలో ఆలోచించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖా అధికారి డా.జె.వెంకటి యాజమాన్యాలను కోరారు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని ప్రైవేట్ యాజమానులు, మెడికల్ డైరెక్టర్లకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశానుసారం శుక్రవారం సికింద్రాబాద్ మినిష్టర్ రోడ్ లోని కిమ్స్ ఆసుపత్రి సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డా.వెంకటి విచ్చేసి మాట్లాడారు. ప్రతి ప్రయివేట్ ఆసుపత్రి వారు వారి, వారి రేట్లను తప్పని సరిగా ఆసుపత్రులలో రోగులకు, వారి సహాయకులకు కనిపించే విధంగా ఆయా ఆసుపత్రులలో ప్రదర్శించాలని,రేట్ల ప్రతి సంవత్సరం జూన్ నెలలో తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ కార్యాలయంలో అందచేయవలెనని పేర్కొన్నారు .వీటిలో పేర్కొన్న విధంగానే వ్యాదిగ్రస్తుల నుండి చార్జీలను వసూలు చేయాలని ఆయన కోరారు. ప్రతి ఆసుపత్రి రిజిస్ట్రేషన్, రెన్యువల్ తప్పని సరిగా చేయించుకోవాలని లేని పక్షంలో.. 20 చట్ట ప్రకారం పెనాల్టీ వసూలు చేయబడునని తెలిపారు. పొల్యూషన్,బాయోమెడికల్, ఫైర్ సర్టిఫికెట్లు ,ఆక్యుపెన్సీ సర్టిపికెట్లు తప్పని సరిగే కలిగి ఉండాలని, ప్రైవేట్ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ చట్టం ప్రకారం అన్ని రకాల సర్టిపికెట్లు కలిగిలేని ,నిబంధనలు ఉల్లంఘిస్తే వైద్యం చేసే ఆసుపత్రులు, నిబంధనలకు విరుద్దంగా అధిక చార్జీలు వసూలు చేసే ఆసుపత్రులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటి హెచ్చరించారు.గర్భస్థలింగ నిర్ధారిత నిషేదిత చట్టంను కలెక్టర్ ఆదేశాల ప్రకారం హైదరాబాద్ పిల్లాలో అమలు పరచుటకై పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని,చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు జరిపే ఆసుపత్రులు,అబార్షన్లు నిర్వహించే వాటిని గుర్తించి ముసివేయనున్న ట్లు డా. వెంకటి తెలిపారు. ఆయ్ష్మాన్ భారత్ లో అన్ని ఆసుపత్రులు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ బర్త్సోర్టల్ లో ఏరోజు జరిగిన జననాలను ఆరోజు నమోదు చేయాలని, అంటు వ్యాదులకు సంబంధించిన వివరాలను ఎచ్ఎంఐఎస్ పోర్టల్ నందు ఎంట్రీ చేయాలని, అంటువ్యాదులు,అంటని వ్యాదులకు సంబందించిన వివరాలు (ప్రతి ఆసుపత్రి) యాజమాన్యం ప్రతినెల పిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయములో అందజేయాలని ఆయన కోరారు. ఐడిఎస్ పి రిహార్షులను కూడా ప్రతి ఆసుపత్రి యాజమాన్యం అందచేయలని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 450సభ్యులు పాల్గొన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల యాజమానుల అధ్యక్షుడు డా. భాస్కర్ రావు మాట్లాడుచూ.. హైదరాబాద్ జిల్లాలోని (ప్రతి ఆసుపత్రి) వారు నియమ నిబందనలను అనుసురించి ,ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వారివారి ఆసుపత్రులను నిర్వహించు కోవాలని కోరారు. తనిఖీలకు వచ్చే అధికారులకు తప్పని సరిగా ఆసుపత్రి యాజమాన్యాలు సహకరించిలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ డా.మినిజ్ జాఫర్, సభ్యులు డా. కిషన్ రావు, గైనకాలజి అర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జియమాలిని, డా.నిర్మల ప్రభావతి, డా. అశ్రుత రెడ్డి, డా.కల్పని, డా.పర్ష, సీనియర్ పబ్లిక్ హెల్త్ అధికారులు, మలేరియా పిల్ట్ స్పాటి ప్పికల్ మలేరియా అధికారి నిరంజీన్,అధికారి ఆనంద్, ఎక్స్ మాస్ మీడియా అధికారులు రాములు, ఉపమాస్ మీడియా అధికారులు వెంకటేశ్వర్లు,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నోట్: హైదరాబాద్ జిల్లా పరిధిలోని సంతాన సాపల్య కేంద్రాలను నిర్వహించే వైద్యులు తప్పనిసరిగా కమీషనర్ తెలంగాణ ప్రభుత్వం ద్వారా లేవల్ 1 సర్టిపికెట్టే పొందిన తర్వాతనే సంతాన సాపల్య కేంద్రాలను ప్రారంభించాలని డా. వెంకటి తెలిపారు.



రవీంద్రభారతిలో శ్రీపాద జయంతి లో పాల్గొన్న సీ ఎం..
ముషీరాబాద్ మేజర్ న్యూస్

# విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన పెంచుకోవాలి : అరుణ





కూకట్ పల్లి మేజర్ న్యూస్, విద్యార్థులు చదువుతోపాటు వైజ్ఞానిక పరిజ్ఞానాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్ ఆర్ డి జి విద్యాసంస్థల డివ్యూటీ జనరల్ మేనేజర్ అరుణ అన్నారు. కూకట్ పల్లి శుభోదయ కాలనీలో ని ఎస్ ఆర్ డి జి స్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఆర్ డి జి సంస్థల డివ్యూటీ జనరల్ మేనేజర్ అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ పేరు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసే అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సైన్స్ పట్ల, ప్రకృా ఎతి పట్ల అవగాహన ఏర్పడడంలో సైన్స్ ఫెయిర్లు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీజగన్నాథ్ ద్వార్ ఖాకీ ఆఖాడా మఠ్ నూతన పీఠాధిపతి శ్రీ అమృత్‌దాస్ మహరాజ్ ఖాకీకి శుభాభివందనల వెల్లువ





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బేగంబజార్ చుడిబజార్ మార్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీపంచ్ రామనందియా ఖాకీ ఆఖాడా శ్రీజగన్నాథ్ ద్వార్ నూతన మఠాధిపతిగా గత మూడు రోజులక్రితం శ్రీ జయదేవ్ ఖాకీ మహరాజ్ శిష్యులు శ్రీఅమృత్‌దాస్ ఖాకీ మహరాజ్ నూతన మఠాధిపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో శనివారం రాష్ట్రంనుంచేగాక, ఇతర ప్రాంతాల నుంచి పలువురు మఠాధిపతులు ఇక్కడి మఠానికి విచ్చేసి, నూతనంగా మఠాధిపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీఅమృత్‌దాస్ ఖాకీ మహరాజ్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈమేరకు అఖిల భారత ఖాకీ అఖాడా అధ్యక్షులు శ్రీమాన్ మహంత్ మోహన్‌దాస్ ఖాకీ మహరాజ్ సమక్షంలో శ్రీఅమృత్‌దాస్ ఖాకీ మహరాజ్ నూతన మఠాధిపతిగా పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శ్రీమాన్ మహంత్ మోహన్‌దాస్ ఖాకీ మహరాజ్ ప్రత్యేకంగా నియామక పత్రాన్ని నూతన మఠాధిపతి శ్రీఅమృత్‌దాస్ ఖాకీ మహరాజ్‌కు అందజేశారు. అనంతరం నూతన మఠాధిపతి శ్రీఅమృత్‌దాస్ మహరాజ్ మాట్లాడుతూ ఖాకీ అఖాడా మఠ పట్టాభిషేకం కార్యక్రమానికి విచ్చేసిన శ్రీమాన్ మహంత్ మోహన్‌దాస్ ఖాకీ మహరాజ్ గారికి,ఇతర సాధు,సంతువులకు, మహంత్‌లకు మఠం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

**PUBLIC NOTICE**
**WHOM SO EVER CONCERN**

General Public Is Here by Inform That My Clients Smt. Phani Durga Malleswari, W/o Late K. Mohan Kumar, K. Swapna Madhuri, D/o Late K. Mohan Kumar & K. Lakshmi Ramya Deepti, D/o Late K. Mohan Kumar, All are R/o H. No.1-1-287/23/A, First floor, Bapunagar, Chikkadpalli, Hyderabad - 500020, have filed the **OS No. 82 of 2024** before **The Hon'ble V Senior Civil Judge, City Civil Courts, at Hyderabad** and the matter is posted on **01-04-2024**, claiming legal heir certificate and also to the schedule property as sole legal heirs to Late K. Mohan Kumar S/o Late K. Gurumurthy who died on 29-02-2012. Public Notice made by Hon'ble Court hereby invites claims or objections from heir or legal heirs or other claimants/objectors to the issuance of Legal Heir certificate and interest of the deceased Late K. Mohan Kumar S/o Late K. Gurumurthy within a period of 15 (fifteen) days from the publication of this notice, with copies of such docu- ments and other proofs in support of his/her the claims/objections for issuance of the Certificate. If no claims/objections are received within the period prescribed above, the Hon'ble Court will issue the certificate after 15 days from the date of Advertisement.

Sd/- **M. KANAKA DURGA,**
**LL.M,M.COM,MBA Advocate**
**# 19-4, Niharika Nivas,**
**Gautamnagar Road, Malkaj-giri**
**Medchal-Malkajgiri, T.S-500047.**
**Cell: +91 9030484458**
**Email: durgaimpeccable@gmail.com**

COURT NOTICE
Before The Hon'ble1ST AJCJ cum 14AMM; Hatyathnagar Courts;
O.S.No.46 of 2024

Between:
Popury Gopala Krishna& others ...Plaintiffs
Vs.
The TahsildharAbdullapurpetand Whomsoever ...Defendants

I hereby give this Court Notice in compliance of the directions of the honourable as the Counsel for the Plaintiffs:

WHEREAS the PlaintiffsPopury Gopala Krishna, P. Nageshwar Venkat Raman, P. Alivelu, P. Swarnalatha Venkatraman and T. Leela Venkateswara Rao,S/o or D/o late Ambanna Sastry Popuri, R/o 16-11-22/142, Moosarambagh, Hyderabad 500036 have filed this O.S.No. 46/2024 and the same is at paper publication state.

They sought to declare them asonly legal heirs of Deceased P.C.S.V. RAMAN S/o. late P.A. SASTRY, in respect of suitproperty as in Sale Deed No. 2025/1984, dated 27-02-1984, S.R.O. Hayathnagar, RR Dist, of three plots Nos. 118, 119&120 Sy. No. 227/2, at Abdullapurmet, RR Dist.

THEREFORE, Please take notice that, if anyone of you is the legal Heir of the late Ambanna Sastry Popuri, you may come andappear before this Hon,ble court on 05-03-2024 at 10-30 AM with proof, else the Plaintiffs shall be declared as only Legal heirs of him.

**N. RAJA SEKHARAM,** Advocate, Plot No. 362, # 5-5-237/302, Prasanth Nagar, VanasthaliPuram, Hayathnagar, HYDERABAD - 500070, Phone: 9440401658,

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD**
O.S.No. 1708 of 2019

Between:
Canara Bank, DPDO Branch, Hyderabad ...Plaintiff
And
Sri Vazrapu Laxmi Narasimha Rao and another ...Defendants

To
1.Sri Vazrapu Laxmi Narasimha Rao S/o Late V.Satya Narayana Murthy, aged about 59 years, 0cc: P.S.to Chief Engineer, R/o H.No.9-1-19/42/A, Vinayak Nagar, Langer House, Hyderabad-500008. PH NO: 9440474910.
2.Sri R.Narasimha Rao S/o Late R.V.Ramaiah, aged about 64 years, Occ: Employee(UDC), R/o H.No.10-5-819/2, Nandananagar, N.Lalaguda, Sec'bad-500017. PH NO: 9676674259.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.89,423/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 20th March, 2024, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
**N.VENUGOPALA RAO,** Advocate.
1-2-234/2/1, Plot No. 2/P, Road no. 4, S.R.L Colony, Kothapet, Hyderabad. Cell: 9849264568.

**IN THE COURT OF THE XI ADDL DISTRICT JUDGE :: R.R DISTRICT AT: L.B NAGAR**
E.P.No. 680 OF 2018

BETWEEN:
MANAPPURAM FINANCE LIMITED ...Decree-Holder
AND
Salla Venkat Reddy & Another ...Judgment-Debtor/s

To
I .Salla Venkat Reddy, S/o. Gopal Reddy, aged about not known to DHR, 0cc: Business, R/o. H.No. 10-59, Meerpet, Saroornagar, Ranga Reddy District-500035.
2.Mogilla Venkatesh, S/o. Jangaiah, aged about not known to DHR, 0cc: Business, R/o. H.No. 11-19-30/A, Saroornagar, Bhagath Singh Nagar Colony, Ranga Reddy District-500035.

Please take notice that Decree Holder had filed the above E.P No. 680 of 2018 and the Hon'ble court was pleased to order paper publication as such you are hereby suggested to appear before the Hon'ble court personally or through your advocate on 13.03.2024 at 10.30 A.M or otherwise the matter will be decided. Hence the Notice.

( By order of the court )
**S. NARENDER REDDY,**
ADVOCATE
O/o FLAT NO. 103 CITY CENTRAL APARTMENTS, MARGADARSHI COLONY, KOTHAPET, HYDERABAD-500 102,
Ph: 98480 61996

# రేషన్ షాపులు పేద ప్రజల ఆకలిని తీర్చే అక్షయపాత్రలుగా ఉండాలి

- షేర్ గేట్ రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ
- షాపు నిర్వాహకుడిని ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేసిన కార్పొరేటర్
- సమస్యలు పునరావృతం అయితే సహించేది లేదు
- కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఓటు వేసి గెలిపించిన ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, తన పనితనంతో ప్రజల మనసును దోచుకుంటున్న కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్. తెల్లవారింది మొదలు.. సూర్యాస్తమయం వరకు హిమాయత్ నగర్ డివిజన్లో ఆకస్మిక తనిఖీలు, అధికారులకు వినతి పత్రాలు, సమస్యలపై పోరాటంతో హడలెత్తిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం షేర్ గేట్లోని ,నెంబర్ 496 రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపును నిర్వహిస్తున్న దీన్ అలీని ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. రేషన్ నాణ్యత, తెరిచి ఉంచుతున్న సమయం, నెలలో 15 రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటున్న విషయం, కార్డు హోల్డర్ల సంఖ్య, కేంద్రం ఇస్తున్న బియ్యం వాటా,తదితర విషయాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఆ సమయంలో అక్కడ ఉన్న రేషన్ లబ్ధిదారులను,వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వారు గత సంవత్సర కాలంగా సన్నబియ్యం అందడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై కార్పొరేటర్ హిమాయత్ నగర్ మండల తాసిల్దార్ తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. పలువురు కార్డుదారులు తెలిపిన సమస్యలను నోట్ చేసుకొని త్వరలో పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం రేషన్ విషయంలో ఫిర్యాదులు ఉంటే తనకు తెలపాలని చెప్పారు. రేషన్ షాపులు పేద ప్రజల ఆకలని తీర్చే అక్షయపాత్రులుగా నిలిచిపోవాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మన్సూర్, సయ్యద్ ,ముజఫర్, అబ్దుల్లా, మహేష్, అనీష్, అభిషేక్, హితేష్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా

# పోలియో చుక్కలు వేయించాలి

### ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పోలియో రహిత సమాజమే మన ధ్యేయం కావాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు ,పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్యకర బావిష్యత్తుకిచ్చే భరోసా అని,తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి చిన్నారుల జీవితాలలో వెలుగును నింపాలని అన్నారు.



# సత్యనారాయణ స్వామి హెూమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లాంపెట్ లో మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ నివాసంలో శనివారం నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వారి హోమము, వ్రతంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, మహేందర్ యాదవ్, భారత్ కుమార్, సాయి యాదవ్, సీనియర్ నాయకులు కుంటి నాగరాజు, విష్ణు వర్ధన్ రెడ్డి, మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, నాయకులు శ్రీశైలం యాదవ్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, పట్టుదలతో అత్యుత్తమ ఫలితాలు

### శారదానగర్ కాలనీ కార్యదర్శి కె.ఎల్.ఎన్ రావు

వనస్థలిపురం,మేజర్ న్యూస్ః క్రమశిక్షణ, సమయ పాలన, పట్టుదలతో ముందుకు సాగితే సాధ్యం కానిది లేదని ఆ దిశగా విద్యార్థులు, నిరుద్యోగులు ముందుకు సాగాల్సిన అవసరం ఉందని శారదానగర్ కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి కె.ఎల్.ఎన్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉద్యోగం చేస్తూనే పట్టుదలతో చదివి మరో రెండు ఉద్యోగాలకు అర్హత సాధించిన శారదానగర్ కాలనీ వాసి జి. పద్మావతిని ఆయన కలిసి శుభాకాంక్షలు తెలుపుతు అభినందించారు. తమ కాలనీ వాసి పద్మావతి ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాల్లో అర్హత సాధించడం సంతోషదాయకంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ముఖ్యంగా మాతృభాష



సేవలో పాల్గొనేందుకు సంసకృతంలో ఉత్తీర్ణత సాధించిన కూడా తెలుగు జూనియర్ లెక్షరర్గా ఉపాధిని స్వీకరించడం చాలా ఆనంద దాయకం అని, కాలనీలోనే బాల్యం నుంచి నివసించి ఉన్న తన్నీరు రమణయ్య కుమార్తె పద్మావతి భర్త కూడా విద్యావంతులుగా ప్రైవేట్ కళాశాలలో గణిత శాస్త్ర లెక్షరర్గా పని చేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మావతిని శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికే నా మొదటి ప్రాధాన్యత

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమనికే నా మొదటి ప్రాధాన్యత అని, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజలకు కోసం పాటు పడుతున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. శనివారం 14వ డివిజన్ పరిధి గోకరాజు రంగరాజు కాలేజ్ రోడ్ లో 10లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవనం కోసం స్థలాన్ని శుభ్రపరచడం వంటి పనులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ రాజేశ్వరీ చౌదరీ, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి శంఖుస్థాపన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, దుండిగల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# యూజీఎస్ అండర్గ్రాడ్ సమ్మిట్కు వేదికైన టి-హబ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి టీ హబ్లో జరిగిన సమిట్లో వ్యాపార రంగంలో అడుగులు వేయాలనుకునే అండర్ గ్రాడ్యుయేట్ల కోసం అనేక మంది నిపుణులతో ఇంటరాక్టివ్ సెషన్లు జరిగాయి. ఈ సమిట్ లో ఐఏఎస్ అధికారులు, స్టార్టప్ సంస్థల ఫౌండర్లు, కార్పొరేట్ రంగంలోని నిపుణులు, విశ్లేషకులు పాల్గొన్నారు. మూడువేల మంది విద్యార్థులతో టీ హబ్ పరిసరాలు సందడి సందడిగా కనిపించాయి. ఐఏఎస్ జీవీఎస్ పవన్ దత్త, ఐఆర్ఎస్ తరుణ్ రెడ్డి, గాయత్రి, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో పాటు తెలుగు సినీ ప్రముఖులు, సింగర్లు రేవంత్, దామిని, ప్రణవ్ కౌశిక్, ప్రీతి పగడాల, స్టాండప్ కమెడియన్ రాజశేఖర్ మామిడన్న, వంటల కుమారీ ఆంటీలు స్టూడెంట్ సమిట్కి హాజరయ్యారు. ఉన్నత విద్య అభ్యసించాలనుకునేవాళ్ల నుంచి . స్టూడెంట్ ట్రైబ్ సంస్థ నిర్వహించిన యూజీఎస్ అండర్గ్రాడ్ సమిట్కి హైదరాబాద్ టీ హబ్ వేదికైంది. వినూత్న విద్యా విధానం, వైవిధ్యమైన భవితను గడించేందుకు ఈతరం విద్యార్థులకు ఉన్న అవకాశాలను తెలియజేసే యూజీఎస్ కార్యక్రమంలో విద్య, వ్యాపార, కార్పొరేట్ రంగాల నిపుణులతో చర్చాగోష్ఠి లను నిర్వహించి అండర్ గ్రాడుయేట్ విద్యార్థులకు మెళకువలు నేర్పుతూ వాళ్ళకు నచ్చిన రంగాలలో రాణించే సూత్రాలను అందించింది. కాలానికి తగ్గట్టే వ్యూహాలు మారాలి. ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తేనే ఏ రంగంలోనైనా నిలదొక్కుకోగలము. రానున్న రోజుల్లో యువతరం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తు సాగితే మన దేశం నుంచి ఎంటర్ప్రెన్యూర్ల సంఖ్య వందల రెట్లు పెరుగుతుందని స్టూడెంట్ ట్రైబ్ నిర్వాహకులు చరణ లక్కరాజు తెలిపారు. ఇటీవలి కాలంలో ప్రతి ఏటా వేలమంది అండర్ గ్రాడుయేట్లు ప్రయోగాల బాట పడుతున్నారు. స్టార్టప్ రంగంలో మరితర రంగాలలో ఎంతోమంది విద్యార్థులు ఔత్సాహికంగా అడుగులు వేస్తున్నారు. అలాంటివాళ్ళకు ప్రత్యేక మార్గదర్శన కల్పిస్తే మనదేశంలోని యువత అద్భుతాలను సృష్టిస్తారని చరణ్ తెలిపారు.

# ఎల్లారెడ్డిగూడ ప్రాథమిక పాఠశాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్.. క్విసిటివ్ టెక్నాలజీ సొల్యూషన్ ఇండియ ప్రైవేట్ సంస్థ డైరెక్టర్ కల్యాణ చక్రవర్తి ఆద్వర్యంలో శని వారం యల్లారెడ్డి గూడా ప్రాథమిక పాఠశాల కార్యక్రమం లో ఎమ్మేల్యే బండారి లక్ష్మా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి ,బ్యాగ్స్ ,నోట్ బుక్స్ ,పెన్నులు ,పెన్సిల్స్,చక్లెట్స్ మరియు రెండు కంప్యూటర్స్ అలాగె ఒక సమత్సర కాలం పాటు ఇంటర్నెట్ ఉచితముగా అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో క్విసిటివ్ టెక్నాలజీ సొల్యూషన్ ఇండియ ప్రైవేట్ సంస్థ వారి బ్రాఎంద సభ్యులు నాయకుడు నవీన్ గౌడ్ ,భాస్కర్ గౌడ్ , సతిష్ ,హరిదండ ,ప్రశాంత్ ,రఘు ,రోహిత్ ,సురేష్ ,శ్రీనివాస్ ,వీరేష్ ఎల్లారెడ్డి గుడా ప్రధానోపాధ్యాయులు భగవత్ తదితరులు పాల్గోన్నారు



# విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :విద్యార్థులు వారిలో ప్రతిభకు మరింత పదును పెట్టి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. క్షత్రియ యూత్ ఫెడరేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు కూకట్ పల్లి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న వేళ వారిని ప్రోత్సహించేందుకు కంపాస్ బాక్స్ , పరీక్ష ప్యాడ్ సెట్ ను విద్యార్థులు అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారిని అభినందిస్తూ ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారికి ఈ విధంగా చేయూతను అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు కూడా ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు. అదేవిధంగా తల్లిదండ్రుల ఆశల నెరవేర్చి జీవితంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో.. క్షత్రియ సభ్యులు శ్యామల రాజు, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు సుధీర్ వర్మ ,భీమరాజు రాము కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంతోష్ , సెక్రటరీ ప్రభాకర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో ఆలయంలో టీన్స్ షెడ్ నిర్మాణం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో శ్రీ స్వామి వారి దర్శనానికి వచ్చు భక్తులు ఎండా వానల నుండి ఇబ్బందులు పడకుండా ప్రధాన ఆలయము ముందర టీన్స్ షెడ్డు నిర్మాణము దాత కూతాడి ప్రకాష్ రెడ్డి సహకారముతో వేయబడుచున్నవి. ఇట్టి పనులను ఆలయ కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాస శర్మ, చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి, ధర్మకర్తలు బబ్బూరి ఆనంద్ గౌడ్, చాతిరి మధు సాఅగర్, మేక సురేందర్ రెడ్డి, బీసుకుంట్ల సతీష్ గౌడ్, చీర తిరుమలేష్, చేగోని సురేష్ గౌడ్ లు శనివారం పర్యవేక్షించడం జరిగింది.

# సంస్కృతి పాఠశాలలో ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన





నిజాంపేట్, మేజర్ న్యూస్ :విద్యార్థుల మేధో సంపత్తికి పాఠశాలలో ఏర్పాటు చేసే విద్య వైజ్ఞానిక ప్రదర్శనలే నిదర్శనాలని కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు తెలిపారు. జగద్గిరిగుట్ట రాజీవ్ సంస్కృతి పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024 ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలించారు. విద్యార్థులు ఎంతో చక్కగా రూపొందించిన మోడల్స్ ను ఆయన అభినందించారు. చిన్నప్పటినుంచే శాస్త్ర విజ్ఞానంపై అవగాహన కల్పించే దిశగా పాఠశాలలు కృషి చేయడం సంతోషకరమన్నారు. పాఠశాల ఏర్పాటు చేసే కార్యక్రమాలకు విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమానికి హాజరైన ట్రస్మ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుందన్నారు. టీచర్లు విద్యార్థులను ఎంతో చక్కగా తీర్చిదిద్దారని కొనియాడారు. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మోడల్స్ రూపంలో తయారు చేయడమే కాకుండా చక్కగా వివరణ చేశారని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్మా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, వైష్ణవి గ్రూప్ పాఠశాలల చైర్మన్ నర్సింహులు గౌడ్, వివిధ పాఠశాలల కోరస్పాండెంట్స్ నరేందర్, వినోద్, సంస్కృతి పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డమీది బాలరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ హెూం మంత్రి మహమ్మద్ అలీ జన్మదిన వేడుకలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : మాజీ హోంమంత్రి మొహమ్మద్ అలీ జన్మదిన వేడుకలు ఆజంపురలలోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. మలక్పేట్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనిత నాయక్ వైస్ చైర్మన్ భూమేష్ తో కలిసి కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భీమా నగర్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తా : కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో మౌలిక సదుపాయాలకు రూపకల్పన చేస్తూ ముందుకు సాగుతున్నట్లు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. హస్తినా పురం డివిజన్ బీమాన్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం సభ్యులు శనివారం హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయకును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. స్పందించిన కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలు తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. నూతనంగా అభివృద్ధి చెందుతున్న కాలనీలో రోడ్లు త్రాగునీటి డ్రైనేజీ సమస్యలను అంచలంచెలుగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.కార్పొరేటర్ ను కలిసిన వారిలో భీమా నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే. వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జి. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఏ .నరేష్, కోశాధికారి ఎం .కృష్ణ ,కార్యవర్గ సభ్యులు ఏ .వెంకటేష్ గౌడ్, ఏ. సత్యనారాయణ చారి ,భగవాన్ రెడ్డి, కొండా నాయక్, కిషన్ ,శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## సమస్యలేని డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఫతేనగర్ డివిజన్లో సమస్యలు లేని డివిజన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. ఫతేనగర్ డివిజన్ పరదిలోని ఇందిరాగాంధీపురంలో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, జలమండలి మేనేజర్ అనిల్ కుమార్ తో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారీ వర్షాలకు అస్థవ్యస్థమైన డ్రైనేజీ స్థానంలో నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రూ.10 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. వచ్చే వానాకాలం నాటికి డివిజన్ పరధిలోని ఏ కాలనీలో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా పనులను పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఇప్పటికే పలు కాలనీల్లో డ్రైనేజీ పైప్‌లైన్లలు పూర్తిచేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్రాన్, షౌకత్, సలీం, సలీం బై అన్వర్, నిసార్, సంతోష్, నూర్ భాయ్, పాల్గొన్నారు.

## సరూర్‌నగర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సైదిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్(SHO)గా బాధ్యతలు స్వీకరించిన వి. సైదిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్చం అందించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డిఈ కార్యక్రమంలో రేపల వినయ్, రాఘువేంద్ర, పురుషోత్తం, శశి యాదవ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ను బిజెపి పార్టీ నుండి బహిష్కరించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిని దూషించడం హేయమైన చర్య
- తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెలకు లక్ష్మణరావు గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిని దూషించిన బండి సంజయ్ ను బిజెపి అధిష్టానం పార్టీ నుండి బహిష్కరించాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం హైదర్ గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో గౌడ సంఘం నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.... తెలంగాణ సమాజం తలదించుకునేలా ప్రజా ప్రతినిధిగా ఉన్న బండి సంజయ్, స్త్రీమూర్తిని దూషించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. దేశం, ధర్మం, ఆలయాలు అనే బిజెపి పార్టీలో బండి సంజయ్ లాంటి వ్యక్తి కొనసాగడం ఆ పార్టీకి సిగ్గుచేటని ఎద్దేవ చేశారు. బిజెపి నిజంగా సనాతన, సంస్కృతి, సాంప్రదాయాలకు కట్టుబడి ఉంటే సంజయ్ ను పార్టీ నుంచి వెళ్ళగొట్టాలని అన్నారు. స్త్రీలను దూషించడమే బిజెపి పార్టీ సాంప్రదాయమా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎంపీల సంఘానికి నాయకుడిగా, సీనియర్ రాజకీయ నాయకుడిగా, బలమైన బీసీ నాయకుడిగా పేరు సంపాదించుకున్న పొన్నం ప్రభాకర్ ను ఢీకొనలేక వారి మాతృమూర్తిని కించపరిచేలా మాట్లాడడం బండి సంజయ్ చేతగానితనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మాతృమూర్తులను గౌరవించలేని ఇటువంటి వ్యక్తులను రాజకీయాలనుంచి బహిష్కరించాలని ప్రజలకు పిలువునిచ్చారు. బిజెపి అధిష్టానం బహిష్కరించని పక్షంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ ప్రజలు బిజెపినీ ఒక్క సీటులో కూడా గెలిపించరని తెలిపారు. రాష్ట్రంలోని బీసీలు ఐక్యంగా బిజెపి ఓటమికి కృషి చేస్తారని లక్ష్మణరావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు బీడీ గౌడ్, సురేష్ గౌడ్, అజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బౌరంపేట్‌లోని సింహపురి కాలనీలో పర్యటించిన శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి బౌరంపెట్ లోని 19వ వార్డులోని సింహపూరి కాలనీలో శనివారం స్థానిక కౌన్సిలర్ బెంబడి వనితా బుచ్చిరెడ్డి, కాలనీ సభ్యులతో కలిసి కుత్బుల్లావూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ శంభీపూర రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ సహాయ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. మరింత అభివృద్ధి చెయవలసిన అవసరం ఉందని తెలిపారు. మునిసిపాలిటి అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీలోనీ రెడ్డి లాబ్స్ దగ్గర ఉన్న చెరువు కట్ట వద్ద డ్రైనేజీ నీరు నిలుస్తున్న స్థలాన్ని పరిశీలించారు. తక్షణమే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మురళి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిలీనియం హై స్కూల్‌లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదరర్శన

- క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు
- మిలీనియం హై స్కూల్ చైర్మన్ ఎం.వి.పి రఘుబాబు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహయత్‌నగర్ డివిజన్ పరిధి రాజప్పనగర్ కాలనీలోని మిలీనియం హై స్కూల్‌లో క్రియేషన్స్ ఆఫ్ సైన్స్ పేరుతో నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్ధులు ప్రదర్శించిన వివిధ రకాల నమూనాలు అబ్బురపరిచాయి. మిలీనియం పాఠశాల చైర్మన్ ఎం.వి.పి రఘుబాబు ముఖ్య అతిథిగా హాజరై వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించి విద్యార్ధులలో దాగిఉన్న నైపుణ్యతను, సృజనాత్మకతను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి విద్య అందించాలనే సంకల్పంతో మిలీనియం హై స్కూల్ ముందుకు సాగుతుందని, అందులో భాగంగానే తక్కువ ఫీజులతో అనుభవజ్ఞులైన ఆధ్యాపక బృందంచే మిలీనియం హై స్కూల్‌లో విద్యా బోధన సాగుతుందని ఈ సందర్భంగా చైర్మన్ రఘుబాబు వెల్లడించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్దులు ప్రదర్శించిన చంద్రయాన్ – 3, మ్యాథ్స్ పార్క్, సోలార్ ప్లానెట్, బాల రామ మందిరం మోడల్, సినిమా థియేటర్, అంతరించి పోతున్న తోలుబొమ్మలాట చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రైమరీ, ప్రీ ప్రైమరీ విద్యార్దులు ఫ్లవర్ గార్డెన్, ఇంగ్లీష్ ఆల్ఫాబెట్, సీజన్స్, వరి పండించే విధానం, కమ్యూనికేషన్, హ్యూమన్ బాడీ, విటమిన్స్, మినరల్స్, పెరిమీటర్, జూపార్క్, సైన్స్ ఫెయిర్ మోడల్స్ తదితర నమూనాలను విద్యార్దులు ఎంతో అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సూర్యకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్దులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా జక్కిడి శివ చరణ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు
- అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కిడి శివచరణ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మన్సూరాబాద్‌లోని జక్కిడి నివాసానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని శివ చరణ్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని జక్కిడి అభిమానులు ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, పలు ఆసుపత్రులలో పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్పందన బాలాజీ పాపయ్య పరమేశ్వర్ వృద్ధాశ్రమంలో వృద్దులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మన్సూరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్ధులకు పరీక్షా ప్యాడ్స్, పరీక్షకు సంబందించిన కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలూరి పుల్లయ్య, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గంట శ్రావణ్, సీనియర్ నాయకులు పృధ్వీరాజ్, బోనం రఘుపతి, స్వామిగౌడ్, విఠల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వడ్డెరలను ఎస్టీలో చేర్చాలి



ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : అన్ని రంగాలలో వెనుకబడి దుర్భరదారిద్ర్య జీవితాన్ని గడుపుతున్న 20 లక్షల మంది వడ్డెరులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని జాతీయ వడ్డెర సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేష్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా వేముల వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్ లో బిల్లు అమలు కోసం కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరులకు మైనింగ్ పై 20 శాతం ఇచ్చిన రిజర్వేషన్లను ప్రస్తుతం కూడా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వ పనుల్లో 15 శాతం రిజర్వేషన్లను కల్పిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం దానిని రద్దు చేసి కేవలం ఒకటిన్నర శాతం కేటాయించి తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఆ రిజర్వేషన్లను అమలు చేయాలని,మైనింగ్ కార్పోరేషన్, వడ్డెర ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి, చైర్మన్లుగా వడ్డెరులను నియమించాలని ఆయన సిఎంకు విజ్ఞప్తి చేశారు. సిఎంను కలిసిన వారిలో సంఘం నాయకులు పిట్ల శ్రీధర్, వల్లెపు శివకుమార్, పిట్ల ఖతల్, బండారు కుమార్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్వానం



న్యూ ఢిల్లీ లోమార్చి 11 – 16 కేంద్ర సాహిత్య అకాడమీ వార్షిక సమావేశానికి బహు భాషా కవిసమ్మేళ్న నానికి కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత మెర్సీ మార్గరెట్ కు ఆహ్వానం అందింది. ఈమేరకు మెర్సీ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు: ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్

## వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో మరింత మేధాశక్తి ఎం.విఠల్.



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: విద్యార్థుల మేధాశక్తిని మరింత పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.విఠల్ పేర్కొన్నారు.పాపిరెడ్డి నగర్ లోని రాజధాని హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ గుప్తా ఆహ్వానం మేరకు నేషనల్ మెగా ఆర్ట్ అండ్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.విఠల్ హాజరై ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించడం వలన పిల్లలు ఎంతో చురుకుగా ఉండడమే కాకుండా భవిష్యత్తులో వారికంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుంటారని అన్నారు. రాజధాని హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ గుప్తా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రామచంద్ర పల్గున రావు, స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతీయ సనాతన ధర్మం గొప్పది : మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి





హైదరాబాద్,మేజర్‌న్యూస్ : భారతీయ సనాతన ధర్మం చాలా గొప్పదని భారతీయ జనతా పార్టీ నాయకులు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. చేవెళ్ళలోని వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ 'కళాకృతి' పేరుతో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసత్యం నుంచి సత్యానికి, చీకటి నుంచి వెలుగులోనికి, మృత్యువు నుంచి అమరత్వానికి విడిచి పెట్టమన్న ఈ మాటలు సనాతన ధర్మంలోనివన్నారు. ఈ ఆలోచనలు నాలుగైదు వేల సంవత్సరాల క్రితం నుంచి ఉన్నాయన్నారు. వీటికి కుల, మతాలకు సంబంధం లేదన్నారు. ఇంత గొప్ప ఆలోచనలు కేవలం భారతదేశానికి మాత్రమే కలవన్నారు. అణుశక్తిని కనిపెట్టింది యూరప్ కాదన్నారు. వేలాది సంవత్సరాల క్రితం భారత్ కనిపెట్టిందన్నారు. ఎన్నో కారణాలతో భారతదేశ గొప్పతనం, సైన్స్ మర్చిపోయా-మన్నారు. ఆ క్రమంలో స్వాతంత్ర్యం కూడా కోల్పోయామన్నారు. అయితే, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ముందుకు సాగుతున్నామన్నారు.

గత పదేళ్లలో భారతదేశం ఏవిధంగా ఉండేదో గుర్తించారన్నారు. భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆశిస్తున్నారన్నారు. నేషన్స్ ఫస్ట్ దృఎక్పథంతో ముందుకు సాగుతుండటంతో పదేళ్లలో పది నుంచి ఐదో స్థానానికి వచ్చామన్నారు. ఇంకో రెండేళ్లు ఉంటే మూడో స్థానానికి వచ్చేస్తామన్నారు. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు అవుతుందన్నారు. ఆ సమయానికి ప్రపంచంలోనే భారతదేశం నెంబర్ వన్ గా ఉండాలన్న ధ్యేయంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడుగులు వేస్తున్నారన్నారు. మన పిల్లలే మన భవిష్యత్తు అన్నారు. దేశం ముందుకు వెళ్లాలంటే, పిల్లల ఆరోగ్యం ముఖ్యమన్నారు. దీంతో పాటు మంచి విద్య అవసరమన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రపంచంలో అతిపెద్ద కంపెనీల సీఈవోలు, ఎండీలు భారత్‌కు చెందిన వారేనన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ కంపెనీలే ఇందుకు ఉదాహరణ అన్నారు.

గతంలో నాలెడ్జ్ కు ప్రాధాన్యత ఉండేదన్నారు. ఇప్పుడు కమ్యూనికేషన్ కు ప్రాధాన్యత పెరిగిందన్నారు. అందుకే ఏం మాట్లాడినా కాన్ఫిడెన్స్ తో మాట్లాడాలన్నారు. సీబీఎస్ఈ సిలబస్ ఉన్న ఈ స్కూల్ చేవెళ్ళలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. భాష, సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోకూడదన్నారు. మా తండ్రి ఎంత ఎత్తుకు ఎదిగినా గ్రామాన్ని మర్చిపోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కే నరేష్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ లావణ్య నరేష్, డైరెక్టర్ హనుమంతరావు, మౌనికా వెంకటరెడ్డి, హరికృష్ణ, ప్రిన్సిపాల్ మానస చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# 'జ్యోతిర్మయి'బొమ్మల వర్ణమాల ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :బొమ్మల వర్ణమాల 'బొమ్మా బొమ్మా నీ పేరేమి?'పుస్తకావిష్కరణ/పరిచయ సభ రవీంద్రభారతిలో తెలంగాణ సాహిత్యఅకాడమీ ఆధ్వర్యంలో జరిగింది. విశాఖ(ఏపీ), హైదరాబాద్ (తెలంగాణ).. 2 తెలుగురాష్ట్రాల్లో ఈ పుస్తకావిష్కరణ జరగడం విశేషం. పాలడుగు సరోజినీదేవి(తెలంగాణప్రభుత్వం విద్యాశాఖ మోడల్ స్కూల్స్ సంయుక్త సంచాలకులు )ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. రచయిత్రి జ్యోతిర్మయి మళ్ళ బహుముఖ ప్రజ్ఞను అభినందించారు.తెలుగు అక్షరమాలను చిన్నారులకు పరిచయం చేసేందుకు అక్షరాలను బొమ్మలుగా మార్చి మంచి పాట పల్లవులతో పరిచయం చేయడం బావుందని సరోజినీదేవి పేర్కొన్నారు. ఆళ్ళరామకృష్ణ (తెలంగాణ ఎలక్ట్రిసిటీ బోర్డు సీజీఎం,రిటైర్డ్)మాట్లాడుతూ సాహితీకారులకు సామాజిక బాధ్యత అవసరమన్నారు.దేశంలో రాజ్యాంగవ్యవస్థకు ప్రమాదఘంటికలు మోగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలన్నారు.రచయిత్రి సమ్మెట ఉమాదేవి మాట్లాడుతూ నేతలకు రాజకీయప్రయోజనాలు, ఉపాధ్యాయులకు వృత్తిని కాపాడుకునే ఆరాటం మధ్య విద్యార్థులు, విద్యావ్యవస్థ,ప్రజాప్రయోజనాలు దెబ్బతింటు న్నాయని, భాషాభిమానుల లక్ష్యాలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు ఇలాంటి పుస్తకాలు బాలలకు చేరేందుకు విద్యాశాఖ చొరవతీసుకోవాలని పలువురు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలోతెలంగాణ సాహిత్యఅకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి మాట్లాడుతూ పాలసీ మేకర్స్ బాలసాహిత్యాన్ని క్షేత్రస్థాయిలో పాఠశాలలకు చేరేలా చూడాలని,అంగన్వాడి పాఠశాలల్లో ఇలాంటి పుస్తకాలను పరిచయం చేయాలని సూచించారు. సాహితీకారులు-

బ్నిం, శ్రీధర్,బిక్కికృష్ణ,వసీరా,ఎ. చొక్కాపు వెంకటరమణ,వర్చస్వీ ,. అబ్దుల్ వాహెద్,మళ్ళ ప్రభాకరరావు ,శ్వేత సభను సమన్వయం చేసారు.గడ్డం శ్యామల, రామ్మోహనరావు, సావిత్రి,రసవిహారి,హనుమాన్,శ్రీనివాస్,సునీల దీక్షిత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రచయిత్రి జ్యోతిర్మయి- మళ్ళ ప్రభాకర్ రావు దంపతులను ఆళ్ళరామకృష్ణ ఆత్మీయంగా సత్కరించి అభినందించారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాజేంద్రనగర్ నియోజక వర్గం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని ఉమామహేశ్వర్ దేవాలయం వార్షికోత్సవంలో మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ నిత్యం దైవ సేవలో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. దేవుని మనస్ఫూర్తిగా నమ్మిన వారికి ఎటువంటి అపదలు రాకుండా ఆ భగవంతుడే కాపాడుతాడు అన్నారు. కొద్దిరోజుల క్రితమే ప్రధాని మోడి చేతుల మీదుగా అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ ఎంతో ఘనంగా నిర్వహించు కున్న విషయం తెలిసిందే, అలాగే ఈ రోజు ఈ దేవాలయం లో హనుమంతుడి విగ్రహ ఆవిష్కరణ జరుపుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ నాగరాజు, భారతీయ జనతా పార్టీ, మున్సిపల్ ప్రెసిడెంట్ మహేష్, సీనియర్ నాయకుడు మల్లా రెడ్డి, రాష్ట్ర కమిటీ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.



# రాజధాని హై స్కూల్‌లో ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

**విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను వెలికి తీయాలి : చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలుకి తీయడానికి విజ్ఞాన ప్రదర్శనలు దోహద పడతాయని కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం కంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

పాపిరెడ్డి నగర్ లోని రాజధాని హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ గుప్తా ఆహ్వానం మేరకు నేషనల్ మెగా ఆర్ట్ అండ్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించడం వలన పిల్లలు ఎంతో చురుకుగా ఉండడమే కాకుండా భవిష్యత్తులో వారికంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుంటారు అని అన్నారు. అనంతరం రాజధాని హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ గుప్తా శ్రీధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మాయ నరసయ్యలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎంపీ అనిల్‌కు సన్మానం నేడు..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్: నూతనంగా రాజ్యసభకు ఎంపికైన ఎం.అనిల్‌కుమార్ యాదవ్‌కు ముషీరాబాద్ నియోకవర్గం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నేడు ఆదివారం మార్చి 3న సా. 5గం.లకు కాశిష్ ఫంక్షన్‌హాల్లో ఆత్మీయ సన్మాన సభ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు అజయ్‌రెడ్డి, అరుణ్‌యాదవ్, శ్రీకాంత్, ఎం.స్వరూప, ఎంగంగుప్త, ఎం.అనసూయ,పగడాల కృష్ణవేణ, భారతి,జేమ్స్‌జాన్,పి.భాస్కర్,మాజీ కార్పొరేటర్ కల్పనాయాదవ్, డా.అన్సార్‌ఖాన్, తిర్మల్‌రావు, విజయ్‌యాదవ్, మాజీకార్పొరేటర్ వాజిద్‌హుస్సేన్,వీ.ఆనంద్ ముదిరాజ్, మేడిసురేశ్, లక్ష్మిసోమాని, బంగారు మహేశ్,వీడిక్రిష్ణ కేఆర్‌కే ప్రసాద్,పి. శాంతికుమార్, గుర్రంశంకర్,చిరుకలి శంకర్.టి.ప్రఫుల్లారాంరెడ్డి ,డీఎస్ హెన్రీ బ్రూసీ తదితరులు ఈమేరకు ఓ ప్రకటనలో తెలిపారు.

## సరూర్ నగర్ సిఐ సైదిరెడ్డికి కాంగ్రెస్ నేతల సన్మానం



ఎల్బీనగర్ మేజర్ న్యూస్: సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ గా పదవీ భాధ్యతలు అందుకున్న సైది రెడ్డి ని ఎస్.ఐ శ్రీనివాస్ లను లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి అధ్యర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కల్సి శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ కార్యక్రమం లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రోహిత్, దేవేందర్ రెడ్డి,శ్రీనాథ్, నరేందర్, సయ్యద్ అమీర్, రాకేష్ గౌడ్ మరియు సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

# 9210 గురుకుల ఉద్యోగాల నియామకాల్లో ఉన్న గందరగోళాన్ని తొలగించాలి

- అధికారులు ప్రభుత్వ యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు.
- 4000 ఉద్యోగాలు బ్యాక్‌లాగ్ పోస్టులుగా మిగిలిపోనున్నాయి
- గత పాలకుల పంథాలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన.
- జీవో నెంబర్ 6(ఏ) ను తొలగించి డౌన్ మెరిట్ లిస్టు కింద భర్తీ చేయాలి
- ఇందిరా పార్కు వద్ద రెండు రోజుల్లో మహా ధర్నా నిర్వహిస్తాం.
- గురుకుల అభ్యర్థుల బాధితుల సంఘం నేతలు వెల్లడి.



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల పంథా లోనే 9210 గురుకుల ఉద్యోగుల భర్తీని నిర్వహిస్తుండడంతో, 4 వేల ఉద్యోగాలు బ్యాక్లాగ్ పోస్టులుగా మారనున్న నేపథ్యంలో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని గురుకుల అభ్యర్థుల బాధితుల సంఘం నేతలు ఆవేదన చెందారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్లోని దేశోద్ధారక భవనంలో అధ్యక్షులు ఆస్మా బేగం, ప్రధాన కార్యదర్శి రమేష్, సమన్వయకర్త కృాఎష్ణలతో కలిసి విద్యావేత్త అశోక్ కుమార్ విలేకరులతో మాట్లాడారు... గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 6(ఏ) ప్రకారం గురుకుల ఉద్యోగాల భర్తీలో 4వేల ఉద్యోగాలు ఖాళీగా మిగిలిపోనున్నాయని తెలిపారు. ఒక్కో అభ్యర్థికి 4 ఉద్యోగాలు డిఎల్, జేఎల్ ,పిజిటి ,టిజిటి రానున్నడంతో... వారు ఒకే ఉద్యోగంలో చేరి, మిగిలిన మూడు పోస్టులు ఖాళీగా మిగిలిపోనున్నాయని తెలిపారు. వీటిని 1:2 నిష్పత్తిలో తర్వాత అర్హులుగా ఉన్న వారితో నింపాలి తప్ప, బ్యాక్లాగ్ పోస్టులుగా పరిగణించి మరో నోటిఫికేషన్లో భర్తీ చేయకూడదని అన్నారు. ఈ పోస్టుల భర్తీకి రీ లింక్ష్మెంట్ విధానం, డౌన్ మెరిట్ లిస్టు కింద భర్తీ చేయాలి తప్ప ఖాళీగా ఉంచటం ప్రభుత్వ ఉద్దేశ పూర్వక చర్యగా మిగిలిపోనున్నదని చెప్పారు. గురుకుల ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల లోనే, గత ప్రభుత్వం లోప భూయిష్టమైన తప్పిదాలకు తెరలేపి, ఒకే సిలబస్ తో 4 రకాల ఉద్యోగాలు భర్తీ చేయడం దేశంలో మరెక్కడా లేదని ఎద్దేవా చేశారు. అధ్యక్షురాలు ఆస్మా బేగం మాట్లాడుతూ... తమకు జరుగుతున్న అన్యాయంపై గత 25 రోజులుగా ముఖ్యమంత్రి, మంత్రులు, డిప్యూటీ ముఖ్యమంత్రి, విద్యాధికారులను కలిసిన ఉపయోగం లేకుండా పోయిందని వాపోయారు. నిరుద్యోగుల శ్రమతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం , రీలింక్విష్మెంట్ విధానానికి అడ్డుగా ఉన్న జీవోను తొలగించి, తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ప్రభుత్వం మారినా నాటి జీవోలు ఎందుకు మారవని ప్రశ్నించారు. అధికారులే ప్రభుత్వ యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. ఉచిత బస్, గ్యాస్, కరెంటు పథకాల కోసం జీవోలను మార్చిన చీఫ్ సెక్రటరీ, నిరుద్యోగులకు అడ్డుగా ఉన్న 6( ఏ )జీవోను ఎందుకు తొలగించారని డిమాండ్ చేశారు. మిగిలిన ఉద్యోగాలను డౌన్ మెరిట్ లిస్టు కింద భర్తీ చేయకుంటే ,గురుకుల అభ్యర్థులు మరో ఉద్యమానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. మరో రెండు రోజుల్లో తాము ఇందిరా పార్కు వద్ద మహా ధర్నాను గురుకుల అభ్యర్థులతో కలిసి చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ మహా ధర్నాకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గురుకుల బాధిత అభ్యర్థులు తరలిరావాలని పిలువునిచ్చారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు పీవీ : ఎమ్మెల్యే తలసాని




సనత్‌నగర్, మేజర్‌న్యూస్: దేశం గర్వించదగ్గ గొప్ప నాయకులు మాజీ ప్రధానమంత్రి నర్సింహా రావు అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటీవల పీవీ నర్సింహా రావుకు భారతరత్న ప్రకటించిన సందర్భంగా శనివారం బేగంపేటలోని నర్సింహారావు భవన్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా నర్సింహా రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నర్సింహా రావు ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నర్సింహారావుకు భారతరత్న ప్రకటించడం దేశానికే గర్వకారణం అన్నారు. పీవీ నర్సింహా రావుకు భారతరత్న ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశానికి చేసిన సేవలకు గుర్తింపుగా లభించిన గౌరవం భారతరత్న అని పేర్కొన్నారు. మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఎంతో విశేషమైన సేవలు అందించారని గుర్తుచేశారు. ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చిన ఘనత కూడా పీవీ నర్సింహారావుకే దక్కుతుందన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. దేశ ప్రధానమంత్రిగా పని చేసిన ఏకైక తెలుగు వ్యక్తి కూడా నర్సింహా రావు అన్నారు. దేశంలో 17 భాషలు మాట్లాడ గలిగే ఒకే ఒక్కరు నర్సింహా రావు అన్నారు. విద్య, ఉద్యోగ, వైద్య రంగాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. తన పరిపాలన దక్షతతో ప్రపంచ దేశాలలో భారతదేశ ఖ్యాతిని చాటి చెప్పారని, అలాంటి మహనీయుడికి భారతరత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము అనేక సార్లు డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం కూడా పీవీ నర్సింహా రావు శతజయంతిని సంవత్సరం పాటు ఎంతో గొప్పగా నిర్వహించి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. మరణించిన తర్వాత కూడా ప్రజల మనస్సుల్లో కొందరు మాత్రమే నిలిచిపోతారని, అందులో పీవీ నర్సింహారావు ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కుమారుడు ప్రభాకర్ రావు, కార్పొరేటర్ టి.మహేశ్వరి, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, శేఖర్, బిఆర్ఎస్ నాయకులు ు శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయండి

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన కార్యాలయంలో ఎల్.బి.నగర్ ఇంచార్జి జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి మరియు పలువురు డిప్యూటీ కమిషనర్లచే శనివారం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ పనులు వెంటనే పూర్తి కావాలని తెలిపారు. అలాగే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని తెలిపారు. రాబోయే వర్షాకాలం దృాఎష్టిలో పెట్టుకుని ఓపెన్ డ్రైన్స్ నందు ఉన్న సిల్ట్ ఇప్పటి నుంచే తీయించడం మొదలుపెట్టండి అని తెలిపారు .అలాగే ఎస్.ఎన్.డి.పీ.పనులు సత్వరం పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే కొత్తగా వచ్చిన డిప్యూటీ కమిషనర్లు ప్రతినిత్యం అధికారులచే సమావేశాలు ఎర్పాటు చేసి ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు యాదయ్య,జకియా సుల్తానా,సుజాత లు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ ఎస్‌హెచ్‌ఓగా జి నాగరాజు

### రాజకీయాలు, ప్రలోభాలు, ఒత్తిళ్లు తనపై పనిచేయవ్

### అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### శాంతిభద్రతల విషయంలో రాజీపడం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః రాజకీయాలు, ప్రలోభాలు, ఒత్తిళ్లు తనపై పనిచేయవని జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌ఓ జి నాగరాజు స్పష్టం చేశారు. శనివారం ఆయన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎస్‌హెచ్‌ఓగా వ్యవహరించిన కే సీతారాం చౌటుప్పల్ ట్రాఫిక్ 1కు బదిలీ చేయటంతో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న జి నాగరాజుకు బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మంచి, సమర్థవంతమైన పోలీసింగ్‌ను జవహర్‌నగర్ పీఎస్ పరిధిలోని ప్రజలకు ఇవ్వడానికి శాయశక్తులా ప్రయత్నిస్తానని తెలిపారు. ఫిర్యాదుదారులు ఎలాంటి దళారులను నమ్మకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమస్యలకు పరిష్కారం పొందవచ్చునన్నారు. అలాగే సమాజంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తేలేదన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్‌ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# బకాయిలు చెల్లించకపోతే ఇకనుండి ఏ మందులు సరఫరా చేయలేం

## ప్రభుత్వానికి ట్విన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి...

## గత రెండు సంవత్సరాలనుండి దాదాపు 400 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టారు

## ఈ ఎస్ ఐ, టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి నుండి మాకు రావాల్సిన బకాయిలు విడుదల చేయండి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన కొట్ల రూపాయిల బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ఈఎస్ఐ ఆసుపత్రి కి సైతం మందులు, చికిత్సలకు వినియోగించే వైద్య పరికరాలను సరఫరా చేయలేనీ పరిస్థితుల్లో తాము తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ట్విన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాంచందర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీచేసిన టెండర్ నోటిఫికేషన్ ద్వారా టెండర్లు పొంది గాంధీ, ఉస్మానియా నిమ్స్, నీలోఫర్ లతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు, కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఈఎస్ఐసి ఆసుపత్రులకు మందులు, రోగులకు అవసరమైన వైద్య పరికరాల సరఫరా చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది ఆగస్టు నుంచి తమకు రావాల్సిన బకాయిలు దాదాపు 400 కోట్ల రూపాయలు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గత ఆగస్టు నుండి తమకు రావాల్సిన 80 కోట్ల రూపాయలు చెక్కుల రూపంలో పడేసి ఉంచారని, ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ లో సంప్రదించమని చెవుతున్నారని, తాము ఈ ఎస్ ఐ కి సప్లై చేసి ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ కు వెళ్ళమనడం ఎంతవరకు సమంజసం అన్నారు. గత సంవత్సరం ఈ ఎస్ ఐ కోసం బడ్జెట్ నిధుల పేరిట 62 కోట్లు విడుదల చేస్తామంటూ ఒక నామ మాత్రమైన పత్రాన్ని విడుదల చేశారు తప్ప నిధులు మాత్రం మంజూరు చేయలేదన్నారు. తమ అసోసియేషన్ వారు సప్లై చేసే మందులు క్యాన్సర్, అనస్తీషియా వంటి పెషేంట్ లకు అత్యవసర మందులేనని, వీటితో పాటు సి ప్యాక్ మెషిన్, ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ వంటి పరికరాలను కూడా సప్లై చేస్తామని, ఇవి లేకుంటే పెషేంట్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మంత్రులను, అధికారులను కలిసి ఎంత విన్నవించుకున్నా మాకు గత సంవత్సరం నుండి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని, ఇదుగో ఇస్తున్నాం అంటున్నారే తప్ప నిధులు మాత్రం విడుదల కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై ఒక కేంద్ర అధికారికి వినతి పత్రం అందిస్తే ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి తాము ఈ ఎస్ ఐ కోసం నిధులు అందజేశామని తెలిపారన్నారు. తమ పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని బ్యాంకులకు బాకీలు చెల్లిస్తేనే కొత్త రుణాలు ఇస్తామని అంటున్నారని, ఈ నెల తమకు నిధులు విడుదల చేయకపోతే రోడ్డుపై భిక్షగాడి పరిస్థితి తమకు వస్తుందని, ప్రభుత్వాసుపత్రికి పేదలే పెషేంట్లు గా వస్తారని మా వద్ద ఇప్పటి వరకు ఎంత అవకాశం ఉంటే అంతగా మందులు సప్లై చేస్తూ వచ్చామని, తమ అసోసియేషన్ లో ఉన్న వారికి ఒక్కొక్కరికి కోట్ల రూపాయల బకాయిలు రావలసి ఉందని ఈ విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆయన వాపోయారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఇబ్బందులు కలిగించే ఉద్దేశం తమకు లేకపోయినా ఆర్థిక వనరులు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో సరఫరా చేయలేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య జటిలం కాక ముందే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గిరీష్ భట్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# 400 సీట్లతో కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం.

## విజయ సంకల్ప యాత్రతో తెలంగాణలో బిజెపి అన్ని సీట్లు గెలుస్తుంది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి కళాకారులతో ఘన స్వాగతం.

## కళాకారులతో కలిసి నృత్యాలతో హోరెత్తించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనూహ్య రెడ్డి.

హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : కేంద్రంలో రాబోయే ఎన్నికల్లో 400 సీట్ల తో బిజెపి హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, రాష్ట్ర జానపద వృాఎత్తి కళాకారుల సంఘం గౌరవాధ్యక్షురాలు డాక్టర్ జీ.అనూహ్య రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేంద్రలో, తెలంగాణలో మోజార్టీ సీట్లు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేపట్టిన విజయ సంకల్పయాత్ర విజయవంతంగా సాగిన ముగింపు సంధర్బంగా... నారాయణగూడ వైఎంసీఏ కూడలి నుండి బర్కత్పుర వరకు కళాకారుల నృాఎత్యాలు, డప్పు సప్పులు, పలు రకాల వాయిద్యాలు చేస్తూ కిష్రనెడ్డికి స్వాగతం పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్బంగా అనూహ్యరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో బిజెపి మెజార్టీ 17 ఎంపీ స్థానాలలో విజయం సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి, కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసిన సందర్భంగా 500 మంది





కళాకారులతో ఘన స్వాగతం పలుకామని తెలిపారు. ఈ విజయ సంకల్ప యాత్రతో తెలంగాణ లో బీజేపీ మరింత బలోపేతం అయ్యిందన్నారు. బిజెపి తోనే దేశాభివద్ధి సాధ్యం అవుతుందని, అన్ని వర్గాల ప్రజల అభివద్ధి బిజెపితోనే సాధ్యం అవుతుందన్నారు. కేంద్రంలో బిజెపి హాట్రిక్ విజయంతో అధికారంలో రావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలమైందన్నారు. టిఆర్ఎస్ అవినీతిలో కూరక పోయిందని వెల్లడించారు. ఈ రెండు పార్టీలకు తెలంగాణ ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఈ సంధర్బంగా విజయసంకల్ప యాత్ర విజయవంతంగా ముగిసిన సంధర్బంగా అనూహ్య రెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు కిష్రనెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు చేసిన వివిధ ప్రదర్శనలు అభ్బురపరిచాయి.

# ఎం.ఎస్.జె.క్యాన్సర్ ఆసుపత్రివద్ద అన్నదాన కార్యక్రమంను నిర్వహించిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎం.ఎస్.హుస్సేనీ (ముజీబ్)ఆధ్వర్యంలో శుక్రవారం రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 600వరకు రోగుల సహాయకులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా నెలలో రెండు, మూర్లు సార్లు పేదవారికి ఆహారంను అందించడంవల్ల తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారను. కుటుంబం, స్నేహితులు, యూనియన్ సభ్యుల మద్దతు లేకుండా పని అసాధ్యంఅని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్వతాలు, కె. ఆర్.రాజ్‌కుమార్, కె.శ్రీనివాస్, మహ్మద్ అబ్దుల్ ముజీబ్, ఖాలీద్ అహ్మద్, బి. శంకర్, వైదిక్, బి. శివకుమార్, శేఖర్, మహ్మద్ వహీద్ ముస్తఫా షరీఫ్ మిత్రులు ఉస్మాని అలీ ఉస్మాని, రామకృష్ణారెడ్డి, రోహిత్, హబీబ్ ఛావుష్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన గోమాత మెమోంటోను అందజేసిన లవ్ ఫర్ కౌఫౌండేషన్ చైర్మన్



జస్‌మత్ పటేల్

సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డిని ప్రత్యేకంగా ఏమ్మెల్యే గడ్డం వివేక్‌తోకల్సి శనివారం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్‌మత్ పటేల్ కల్సి, సి.ఎం. రేవంత్‌రెడ్డికి గోమాత మెమోంటోను అందజేశారు. అనంతరం ఆయన ప్రత్యేకంగా సి.ఎం. రేవంత్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్రంలో గోశాలల నిర్వాహకులు ఏదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జస్‌మత్ పటేల్ ప్రత్యేకంగా ఇంజాపూర్‌లోగల తమ గోశాలలను సందర్శించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఏమ్మెల్యే గడ్డం వివేక్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రిధేష్ జాగిర్దార్, కచ్ కడువా పాటిదార్ సమాజ్ అధ్యక్షులు కాంతిలాల్ పటేల్, కార్యదర్శి హన్స్‌రాజ్ పటేల్‌లు పాల్గొన్నారు.

# యువత ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి



గరికిపాటి నరసింహారావు

నల్లకుంట, మేజర్ న్యూస్: యువత ఆధ్యాత్మిక చింతను అలవర్చుకోవాలని ప్రముఖ ప్రవచకులు, మహా సహస్రావధాని, ప్రవచన పరమహంస, పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు పేర్కొన్నారు. శనివారం రాత్ర నల్లకుంట లోని శంకర మఠం ప్రాంగణంలో ఆయన శ్రీ మద్భాగవత అంతర్గత గజేంద్ర మోక్షణము పై జనరంజకంగా ప్రవచించారు. నిరంతర దైవ స్మరణ ద్వారా ఆత్మజ్ఞానం కలుగుతోందని హితవు పలికారు. కోరికలు లేని వాడే జ్ఞాని అని వివరించారు. ప్రవచనాలు సన్మార్గానికి మార్గదర్శకాలని తెలిపారు. ఈ సందర్భంగా మోక్షం , మోక్షణంల అర్థాలను ఆయన ఆసక్తికరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆధ్యాత్మిక, సంగిత, సాహిత్య ప్రియులు పాల్గొన్నారు. కార్యక్రమంను విజయ శంఖారావంతో ప్రారంభించారు.

# విజెఐఎంలో అన్యువల్ ఫెస్ట్ మిలన్ 24







నిజాంపేట్ మేజర్ న్యూస్ : విజ్ఞానజ్యోతి ఇనిస్ట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో ప్రతి ఏడాది మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా ఈసారి మిలన్ 24 పేరుతో క్రీడలు, బిజినెస్ ప్లాన్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బిజినెస్ ప్లాన్ విభాగంలో నిర్వహించిన పోటీలలో పలు కళాశాలలకు చెందిన 13 టీంలు పాల్గొనగా, వాటిలో భవన్స్ వివేకానంద కాలేజ్ కి చెందిన విద్యార్థులు ప్రసాద్ విలాస్, యాష్ బో హర ప్రతీక్, సుమిత్ శర్మ టీం విజేతలుగా నిలిచి రూ. 20,000 ప్రైస్ మనీని అందుకున్నారు. రెండవ స్థానంలో శివ శివాని మేనేజ్మెంట్ కళాశాల కి చెందిన హర్షిత్, పర్మార్ సింగ్ నిలిచి రూ. 10,000 రూపాయలు ప్రైజ్ మనీ ని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి జడ్జెస్ గా ఏ కార్తికేయ చీప్ స్టాప్, ఎంపరాడిగం. కే విప్లవ్ టిప్స్ సంస్థ వ్యవహరించారు. పలు క్రీడల్లో పోటీలు నిర్వహించగా నగరానికి చెందిన 30 కాలేజీకి చెందిన700 మంది క్రీడాకారులు, చెస్, క్యారమ్స్, బాస్కెట్బాల్, త్రో బాల్, బాడ్మింటన్, క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. చివరి రోజున క్రిసాలిన్





పేరుతో నిర్వహించిన కల్చరల్ ఫెస్ట్ లో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని మ్యూజిక్, డాన్స్, రాంప్ వాక్ కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు.

# సత్కారం



గురుకుల జూనియర్ కాలేజ్ లెక్చరర్ పోస్ట్ సాధించిన విద్యార్థి సురేష్ ను సత్కరించిన లైబ్రరీ అధికారులు. సంస్థ కార్యదర్శి పీ.పద్మజ పాల్గొన్నారు. :ముషీరాబాద్ మేజర్ న్యూస్



కాప్రా, మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ లో శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో పలు సమస్యలపై వినతిపత్రంని ఎమ్మెల్యే బండారి కి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . మట్టి గురించి అవగాహన, చేయుపనిలో శ్రద్ధ, కళాదృష్టి లాంటివి ఈ పనికి తప్పనిసరి అనిఅన్నారు. శాలివాహన కుమ్మరి సంఘం వారికి ఏటువంటి సహాయ సహకరములు కావాలన్న తప్పకుండ సహాయం అందిస్తామనీ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమం లో చర్లపల్లి ప్రెసిడెంట్ .బాలరాజ్ నాయకులు ,రవి ,సురేష్ ,రాము ,రాజు ,బబ్లు ,కిషోర్ ,భరత్ ,నరేందర్ ,బిఆర్ఎస్ నాయకులు బోసిగా రాజు గౌడ్ ,ప్రభాకర్ రెడ్డి ,మహేష్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు

# ఘనంగా 2వ ఇంక్యుబేటర్ స్టార్ట్ అప్ ఛాలెంజ్



హైదరాబాద్, 02 మార్చి 2024: కంటి సంరక్షణలో ఆవిష్కరణల కోసం ప్రపంచంలో అత్యుత్తమ స్టార్ట్ అప్‌లను గుర్తించేందుకు ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్‌వీపీఈఐ), ఆల్ ఇండియా ఆప్తాల్మొలాజికల్ సొసైటీ (ఏఐఓఎస్) భాగస్వామ్యంతో '2వ ఇంక్యుబేటర్ స్టార్ట్ అప్ ఛాలెంజ్'నిర్వహించారు. రెండు రోజుల ఈ ఈవెంట్ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ బయోనెస్ట్, కిస్మత్‌పూర్‌లోని రామమ్ ఆత్మకూరి సెంటర్ ఫర్ టెక్నాలజీలో బూట్ క్యాంప్‌తో ప్రారంభమైంది. ముగింపు వేడుకలు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఎల్‌వీ ప్రసాద్ కల్లం అంజి రెడ్డి క్యాంపస్‌లో జరిగాయి. ఈ వేడుకలలో స్టార్ట్ అప్ ఛాలెంజ్ విజేతలను ప్రకటించారు. ఇది బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బీఐఆర్ఏసీ), భారత ప్రభుత్వం బయోనెస్ట్ ప్రోగ్రామ్ క్రింద, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ స్టార్ట్-అప్ ఇంక్యుబేటర్ ప్రధాన ఆసుపత్రి ఆధారిత ఇంక్యుబేటర్‌గా పని చేస్తుంది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ తాత్కాలిక చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (ఆర్ఐసీహెచ్) డైరెక్టర్ జనరల్ అజిత్ రంగ్నేకర్, టీ హబ్ సీఈవో శ్రీనివాస్ రావు మహంకాళి, ఆల్ ఇండియా ఆప్తాల్మొలాజికల్ సొసైటీ (ఏఐఓఎస్) డాక్టర్ హర్భంష్ లాల్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ చైర్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ మాట్లాడుతూ స్పాన్సర్ 'ఆల్కాన్', ఇతర నెట్‌వర్క్ భాగస్వాములకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్ అనువాద పరిశోధనలో విస్తృతమైన ప్రమేయంతో కలిసి పని చేస్తుందన్నారు. ప్రత్యేకంగా హాస్పిటల్ సెట్టింగ్ ఉందన్నారు. మా ఇంక్యుబేటర్ వెంచర్‌లకు మా అభివృద్ధి చెందుతున్న పర్యావరణ వ్యవస్థలో కలిసిపోవడానికి ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ డైరెక్టర్, ఇంక్యుబేటర్ హెడ్ డాక్టర్ రమేష్ కేకున్నయమాట్లాడుతూ ఈ ఏడాది ఆల్ ఇండియా ఆప్తాల్మొలాజికల్ సొసైటీ (ఏఐఓఎస్)తో సహకరించడం ద్వారా స్టార్ట్ అప్ విజిబిలిటీని పెంపొందించడం, నెట్‌వర్కింగ్ అవకాశాలను పెంచుకోవడంపై దృష్టి సారించామన్నారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ స్టార్ట్-అప్ ఛాలెంజ్‌లో మొదటి ముగ్గురు విజేతలు మా ఇంక్యుబేషన్ ఫెసిలిటీలో నగదు బహుమతులు, ఉచిత ఇంక్యుబేషన్‌ను అందుకోవడమే కాకుండా ఎల్వీ ప్రసాద్ సీనియర్ ఫ్యాకల్టీ సభ్యుల నుంచి మెంటర్‌షిప్ కూడా పొందుతున్నారని తెలిపారు. ఈ విజేతలు ఏఐఓఎస్ మద్దతు, తదుపరి వార్షిక సమ్మిట్‌లో తమ ఆవిష్కరణలను ప్రదర్శించే అవకాశం పొందుతారని చెప్పారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఇంక్యుబేటర్ స్టార్ట్ అప్ ఛాలెంజ్ 2024 కాలక్రమం.. అక్టోబర్ 2023లో'2వ ఇంక్యుబేటర్ స్టార్ట్-అప్ ఛాలెంజ్' ప్రారంభించింది. ప్రపంచంలో ఉన్న కంటి సంరక్షణ స్టార్ట్-అప్‌ల నుంచి ఎంట్రీలు వచ్చాయి. మూల్యాంకనం తరువాత వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్స్, డ్రగ్స్,థెరప్యూటిక్స్‌లో ఆవిష్కరణలను ప్రదర్శించే పది స్టార్టప్‌లు దరఖాస్తుదారుల సమూహం నుంచి ఎంపిక చేయబడ్డాయి. అదే సమయంలో 'ఏఐఓఎస్ ఐన్నొవెంట్ హ్యాకథాన్' వినూత్నమైన కంటి సంరక్షణ పరిష్కారాలతో మరో పది మంది సమర్థ నేత్ర వైద్యులను అందించింది. ఈ రెండు ఈవెంట్‌ల నుంచి షార్ట్‌లిస్ట్ చేసిన దరఖాస్తుదారులు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఇంక్యుబేటర్ స్టార్ట్-అప్ ఛాలెంజ్, ఏఐఓఎస్ ఐఇన్వెంట్ హ్యాకథాన్ శుక్రవారం జరిగిన ఇంటెన్సివ్ బూట్ క్యాంప్‌లో పాల్గొన్నారు. అక్కడ పరిశ్రమ నిపుణుల నుంచి తమ వ్యాపార ప్రణాళికలు, వాణిజ్యీకరణ వ్యూహాలను మెరుగుపరచడానికి మార్గదర్శకత్వం పొందారు. అక్కడ తమ సాంకేతికత,ఉత్పత్తులను ప్రదర్శించారు. అనంతరం 'ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఇంక్యుబేటర్ స్టార్ట్-అప్ ఛాలెంజ్', 'ఏఐఓఎస్ ఐఇన్వెంట్ హ్యాకథాన్' రెండింటిలోనూ మొదటి ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు.

ఎ) ఇన్నోవేషన్ కోటీన్ బి) సామాజిక, వైద్య ప్రభావం సి) వారి వ్యాపార ప్రణాళిక మెరిట్

**2వ ఇంక్యుబేటర్ స్టార్ట్-అప్ ఛాలెంజ్ విజేతలు–**

విజేత: సన్‌బాట్స్ ఇన్నోవేషన్స్ ఎల్ ఎల్ పీ, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ లో రూ. 5 లక్షలు, 12నెలల ఉచిత ఇంక్యుబేషన్‌ను అందుకుంటారు. – 1వ రన్నరప్: ఇన్నోవేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ లో రూ. 3లక్షలు, ఆరు నెలల ఉచిత ఇంక్యుబేషన్‌ను అందుకుంటారు. – 2వ రన్నరప్: జాన్‌డాస్ పాకెట్ ఫోల్డబుల్ ఫన్‌డాస్కోప్ వారు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ రూ. 2లక్షలు, 6 నెలల ఉచిత ఇంక్యుబేషన్‌ను అందుకుంటారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7 వరకు అమెజాన్ ఫ్రెష్ సూపర్ వాల్యూ డేస్

amazon fresh

హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఈ నెల 7 న మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 1 నుండి 7 వరకు సూపర్ వాల్యూ డేస్ ఆఫర్స్ ప్రకటించింది. అమెజాన్ , 1వ తేదీ నుండి 7 మార్చి 2024 వరకు సూపర్ వాల్యూ డేస్తో మీ జీవితంలో అద్భుతమైన మహిళలను జరుపుకోవడానికి ఒక ప్రత్యేకమైన మార్గాన్ని అందిస్తోంది. కస్టమర్లు కిరాణా మరియు అనేక రకాల ఉత్పత్తులపై 45% వరకు తగ్గింపులను పొందవచ్చు. రోజువారీ నిత్యావసరాలు, ప్యాక్ చేసిన ఆహారాలు, స్నాక్స్, పానీయాలు మరియు స్టేపుల్స్. అదనంగా, కొత్త కస్టమర్లు వారి మొదటి నాలుగు ఆర్డర్లపై 400 క్యాష్బ్యాక్ను పొందవచ్చు, అయితే ప్రైమ్ రిపీట్ కస్టమర్లు 150 వరకు క్యాష్బ్యాక్ రివార్డ్లను ఆస్వాదించవచ్చు.అదనంగా, కస్టమర్లు ఐసిఐసిఐ బ్యాంక్ డెబిట్ మరియు క్రెడిట్ కార్డ్ని ఉపయోగించి మార్చి 4వ తేదీ వరకు కనీసం రూ. 2,500 లావాదేవీపై 10% తక్షణ తగ్గింపును, ఇతర డెబిట్ మరియు క్రెడిట్ కార్డ్ లను ఉపయోగించి కొన్ని రాయితీలను పొందవచ్చు. కొత్త కస్టమర్లు వారి మొదటి నాలుగు ఆర్డర్లపై రూ. 400 క్యాష్బ్యాక్ ఆఫర్ని పొందగలరు. ప్రైమ్ రిపీట్ కస్టమర్లు 150 రూపాయల వరకు క్యాష్బ్యాక్ రివార్డ్లతో మెగా పొదుపులను ఆస్వాదించవచ్చు.మీ జీవితంలో ప్రత్యేక మహిళలను జరుపుకునే అద్భుతమైన బహుమతి కోసం ఈ మహిళా దినోత్సవం సందర్భంగా గొప్ప డీల్లను అన్వేషించండి, ఇది ఆహ్లాదకరమైన డీల్స్ అందిస్తోంది.

# ప్రజలపై హేతుబద్ధంగా పన్ను విధానాన్ని అమలు చేయాలి : బిజెపి శ్రేణులు






నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలపై హేతుబద్ధంగా పన్ను విధానాన్ని అమలు చేయాలని, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధికారిక కౌన్సిల్ పరిపాలనలో ఇంటి పన్నులు పెంచి, మౌలిక వసతులు మరిచారని బిజెపి శ్రేణులు పేర్కొన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ ఆఫీస్ ముందు బిజెపి శ్రేణులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజల దగ్గర నుంచి వసూలు చేసిన ప్రతి రూపాయిని జాగ్రత్తగా ప్రజావసరాలకే వినియోగించాలని, అదేవిధంగా టిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు కబ్జాలే కాకుండా ,ప్రజలు చెల్లించిన టాక్స్ సంపాదన కూడా దోచుకోవడం పై విచారణ జరపాలన్నారు. నిజాంపేట కార్పొరేషన్ లో ఇంటి పన్ను రెండింతలు చేయడంపై తక్షణమే ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు కాకముందు దాదావు 38వేల ఇండ్లకు ఉన్నపలంగా రెండింతలు ప్రాపర్టీ టాక్స్ పెంచి 2022 సంవత్సరం నుంచి వసూలు చేస్తున్న కార్పొరేషన్ తక్షణమే తగ్గించాలని, గతం రెండు సంవత్సరాల నుండి అదనంగా చెల్లిస్తున్న ప్రాపర్టీ టాక్స్ను వచ్చే రెండు సంవత్సరాలకి చెల్లించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. కార్పొరేష న్లో ప్రజల పన్నుల +బడ్జెట్ మొత్తం బిఆర్ఎస్ పాలకమండలి దుర్వినియోగంపై విజిలెన్స్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. 25 కోట్ల మిగులు బడ్జెట్ కార్పొరేషన్ ఐదు లక్షలకు తీసుకొచ్చి ఆగం పట్టించిన బిఆర్ఎస్ కౌన్సిల్, ప్రజాప్రతినిధుల, కమిషనర్పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ రాష్ట్ర మైనార్టీ మోర్చా మహిళా ప్రముఖ అమలేశ్వరి, ఎస్సీ మోర్చా రాష్ట్ర జాయింట్ కన్వీనర్ దాసి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సెక్రటరీలు అరుణ్ రావు, శేషారావు, ప్రసాద్, అజయ్ కుమార్ రెడ్డి, నవ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఉపాధ్యక్షులు మాధవరావు, ప్రధాన కార్యదర్శి భూపాల్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మదన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముఖేష్ గౌడ్, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు కవితా రెడ్డి, నవ్య, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు సైదులు, బీజవరం ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కార్పొరేషన్ అధికారిక ప్రతినిధి కౌశిక్ నాయుడు, సోషల్ మీడియా కోకనైనర్స్ సురేష్, ఉదయ్, 31 32 డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, ఎల్ల స్వామి, సచిన్, కార్పొరేషన్ కార్యవర్గ సభ్యులు నరేష్ గుప్తా, శివకుమార్, సతీష్ కృాఎష్ణ, వరుణ్, నవీన్, రాజు, జగదీష్, కృాఎష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# సి.ఎం.రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ నాయకత్వంలో శనివారం మధ్యాహ్నం నాంపల్లి గృహకల్పలోని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కేంద్ర కార్యాలయంవద్ద సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ సారధ్యంలో సి.ఎం. ఏనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ సంఘం కార్యవర్గ ప్రతినిధులతోకల్సి సి.ఎం. రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ప్రత్యేకంగా పాలాభిషేకం చేసి,రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కొండూరు గంగాధర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర సంఘం 33 జిల్లాల్లో తిరుగుతూ రాష్ట్ర సంఘానికి అన్ని విధాల అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతోనే అన్ని జిల్లాల్లో సంఘాలను బలోపేతం చేస్తూ జిల్లా సంఘంలో సభ్యులుగా చేరాలని చెప్పిడం జరిగిందన్నారు. ఉద్యోగుల సభ్యుల సంఖ్యను మరింత పెంచేందుకు రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పర్యటించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం 5వ తేదిలోపల నెలసరి జీతాలను ఇస్తానని చెప్పి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు ప్రత్యేకంగా తమ సంఘం తరపున సి.ఎం. రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి,మార్చి నెలల్లో ఒకటవ తేదిన నాల్గవ తరగతి ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలను వారి ఖాతాల్లో వేయడంతో, తమ ఉద్యోగులందరు ఎంతో ఆనందంగా ఉన్నారని,తమ ఉద్యోగులందరు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉన్నారని ఆయన చెప్పారు. తమ ఉద్యోగులందరు రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా అండగా నిలుస్తారని, రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 5వ తేదివరకు జిల్లా,పట్టణ,తాలుకా,మండల కేంద్రాల్లో తమ సంఘం ప్రతినిధులు సి.ఎం. రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసేందుకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో తగిన నిర్ణయం తీసుకోడమేగాక, సంఘం నిర్ణయాన్నికూడ అన్ని జిల్లాల కార్యవర్గం ప్రతినిధులు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఖాదర్ బిన్ హసన్,రాష్ట్ర కోశాధికారి కె. ధన్‌రాజ్,రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ తాహెర్,భరత్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి. శ్రీనివాస్,రాష్ట్ర క్యావర్గ సభ్యులు బి. కార్తీక్,హైదరాబాద్ నగర శాఖ సభ్యులు నర్సింహాచారి,శివకుమార్,ధనంజయ్,రవితేజ,శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ సమస్యపై ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలి





అల్వాల్ మేజర్ న్యూస్ : అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్ లో ఉన్న గ్రీన్ ఫీల్డ్స కాలనీ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు కోరారు. శనివారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం తమకు ఎందుకు న్యాయం కల్పించడం లేదని ప్రశ్నించారు. 1989 నుండి రిజిస్టర్ దస్తావేజులు కలిగి 120 కి పైగా ఇల్లు నిర్మించుకున్న ప్రత్యేక స్టేటస్కో కారణంగా ఈ ప్రాంతం లోని మిగతా ఖాళీ ఫ్లాట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. 1987లో వెంచర్ అయి, 89 నుండి రిజిస్టర్లు చేసుకుంటూ, పలు ఇండ్ల నిర్మాణాలు సైతం చేసుకున్న ఈ ప్రాంతంలో 2023లో పాస్ బుక్ లు తీసుకొని, ఈ ప్రాంతంలో కొంత భాగం మాదంటూ, కొంతమంది అక్రమంగా చొరబాట్లకు పాల్పడుతున్నారని తెలి పారు. ఈ విషయమై స్థానిక ఎమ్మార్వో భావిస్తు న్నట్లుగా 385 386 రీ- సర్వే చేయించడం వల్ల సమస్య పరిష్కారం లభించదని, కావున ప్రభుత్వం దగా పడ్డ వారందరికీ సమన్యాయం చేసేందుకు కృాఎషి చేయాలని కోరారు.

# సుల్తాన్ బజార్‌లో పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కోటి లోని సుల్తాన్ బజార్లో పల్స్ పోలియో పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. శనివారం సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం మనోజ్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఈ అవగాహన ర్యాలీని విద్యార్థులతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేడు, రేవు నిర్వహిస్తున్న పోలియో క్యాంపులో జీరో టు 5 సంవత్సరాల వయసున్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఈ రెండు రోజులు పోలియో మహమ్మారిని ప్రజలందరూ పారద్రోలేందుకు తమ పిల్లలకు రెండు చుక్కలు వేయించి పోలియోపై విజయం సాధించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నర్సు బాయ్, ఏఎన్ఎం సుహాసిని, ఇందిరా, జయలక్ష్మి ,రాధా, సునీత ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా...శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం 16వ వార్షికోత్సవ వేడుకలు



అల్వాల్ మేజర్ న్యూస్ : జొన్నబండ బృాఎందా వనం కాలనీలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం లో శ్రీ షిరిడీసాయినాథుని 16వ వార్షికోత్సవ వేడు కలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం స్వామి వారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ గావిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మ కర్త మాచినేని జోగిరాజు, చిలక విశ్వనాథం, బాల రాజ్, వంశీ, బబిత, బిక్ష పతి, శ్రీనివాస్, రాజిరెడ్డి, ప్రధాన అర్చకులు రాఘవ శర్మ తదితరులు పాల్గొ న్నారు

# కాలానుగుణంగా మార్పులతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు మార్పులు చేసుకుంటూ ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే ఏ రంగంలోనైనా ఉజ్వలంగా రాణించగలుగుతారని వక్తలు పేర్కొన్నారు. భవిష్యత్ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఏ విధంగా నిలదొక్కుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే నిమిత్తం నిర్వహించిన స్టూడెంట్ సమ్మిట్ కు ఐఏఎస్ అధికారి పవన్ దత్త, ఐఆర్ఎస్ తరుణ్ రెడ్డి, సింగర్ లు రేవంత్, దామిని, స్టాండప్ కమెడియన్ రాజశేఖర్ తదితరులు హాజరై ప్రసంగించారు. నానాటికి మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ఇష్టమైన రంగంలో మెలకువలు తెలుసుకుని దూసుకుపోవాలని సూచించారు. ఎంత దూరమైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని అదేవిధంగా ఇష్టమైన రంగంలో ఒక్కొక్కటిగా అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు చరణ్, వరుణ్ తెలిపారు...

# అక్రమంగా ఏర్పాటు చేసిన ముదిరాజ్ ట్రస్ట్ ని వెంటనే రద్దు చేయాలి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కోకాపేటలో గత ప్రభుత్వం మంజూరు చేసిన 5 ఎకరాల ఆత్మ గౌరవ భవన స్థలం నిర్మాణ విషయంలో ఎమ్మెల్సీ బండా ప్రకాష్ ఏకపక్ష నిర్ణయంతో తనకు సంబంధించిన ముగ్గురు వ్యక్తులతో ట్రస్టు ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివిధ ముదిరాజ్ సంఘాల నాయకులు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యతిరేకించారు. వెంటనే బండ ప్రకాష్ అక్రమంగా ఏర్పాటు చేసిన ట్రస్టుని రద్దు చేస్తూ ఆదేశాలు ఇవ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ట్రస్ట్ ని ఏర్పాటు చేసినప్పుడు ఏ ముదిరాజు సంఘాల సలహాలు సూచనలు పట్టించుకోకుండా ఏర్పాటుచేసిన ట్రస్టులోని అక్రమాలను సుమోటోగా తీసుకొని వెంటనే విచారించడానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ముదిరాజుల పట్ల వివక్షత చూపి తమ పతనాన్ని కోరి తెచ్చుకుంది అని, కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపక్షపాతి అని తాము భావిస్తున్నందున వెంటనే ముదిరాజుల అభ్యున్నతికి, సంక్షేమానికి కృాషి చేస్తూ తమ ముదిరాజుల ఇంకొక డిమాండ్ బి సి డి నుండి తమను బీసీ ఏ లోకి మార్పు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, కార్యదర్శి అల్లుడు జగన్ ముదిరాజ్, వివిధ ముదిరాజ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు....

# ప్రజా అవసరాలకు తగినట్లుగా మౌలిక వసతులు

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజల అవసరాలకు తగినట్లుగా మౌలిక వసతులు కల్పిస్తూ, భవిష్యత్ అవసరాలను దృాష్టిలో పెట్టుకుని ప్రణాళిక ఉండాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అధికారులకు సూచించారు. శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు ప్రజలు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రజా సమస్యలపై ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్ లో పనులను త్వరితగతిన పూర్తి చేసి నూతన పనులను చేపట్టేందుకు అన్నీ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా అవసరాలను దృాష్టిలో పెట్టుకొని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు.

# దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద





నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ శివగణపతి సుబ్రమణ్య స్వామి సాయినాథ దేవాలయ ప్రథమ వార్షికోత్సవాలు శనివారం నిజాంపేట లోని స్ప్రింగ్ విల్లా కాలనీలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరువుతున్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి, నిజాంపేట మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, డివ్యూటీ మేయర్ ధనరాజు యాదవ్, స్థానిక కార్పొరేటర్ కొలను మీనా సునీల్ రెడ్డిలు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, కాలనీవాసులు చక్కటి గుడిని నిర్మించుకొని ఇంత గొప్పగా బ్రహ్మోత్సవాలు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. గణేష్ మండప నిర్మాణం కోసం ఎమ్మెల్యే నిదుల నుండి 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తానని తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య యాగాలు హోమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అస్కాని మారుతి సాగర్, బాలకృాష్ణ, సంక్షేమ సంఘ నాయకులు ప్రవీణ్ సురిసెట్టి, వెంకటేశ్వరరావు, సురేందర్, శివ, జక్కుల శ్రీనివాస్, వెంకట్, రమ, టేకుల నరసింహారెడ్డి, మధు, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండు రోజులపాటు ఘనంగా జరగనున్నాయి.



కాప్రా, మేజర్ న్యూస్..హెచ్ బీ కాలనీ సెయింట్ పాల్స్ పాఠశాలలో విద్యార్థుల నైపణ్యాభివృాద్ధి కోసం నిర్వహించిన ఇంగ్లీష్ ఫెయిర్ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు హాజరయ్యారు . కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. విద్యతో పాటు ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి ప్రతిభను గుర్తించడమే కాకుండా వారి అభివృాద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటుందనీ, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, ఎంఎస్ రెడ్డి కంటి ఆసుపత్రి ఛైర్మన్ మునిరత్నం, హోలీ మదర్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్ఎస్ ధనలక్ష్మి, ఓబుల్ రావు, ప్రభావతి, ప్రగతి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నరసింహ, షాలిని, రెహెన, ఉపాధ్యాయుల బృాందం, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హార్టిసన్ ఉద్యోగి నుంచి 40వేలు డిమాండ్ చేసిన ట్రాన్స్‌కో జె.ఏ.ఓ.ను పట్టుకున్న సిటీ రేంజ్–2 అధికారులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఒక ఏడాది నెలసరి జీతానికి సంబంధిన బిల్లును పాస్ చేసేందుకు ఏకంగా సొంత కార్యాలయంలోనే పనిచేసే హార్టిసన్ ఉద్యోగిని ఏకంగా 40వేలవరకు లంచం డిమాండ్ చేసిన ట్రాన్స్‌కో జె.ఏ.ఓ. అధికారిని హైదరాబాద్ సిటీ–2 రేంజ్ అవినీతి నిరోధక శాఖ అధికారులు శుక్రవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని శనివారం రిమాండ్‌కు తరలించారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సిటీ–2 రేంజ్ డిఏస్పీ గంగసాని శ్రీధర్ "మేజర్‌న్యూస్"కు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ ప్రధాన గేట్ ప్రక్కనగల తన కార్యాలయంలో తెలిపారు. టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్.హబ్సిగూడలోగల డి.ఈ.ఈ. కార్యాలయంలో జూనియర్ అక్కౌంట్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న సామా విజయసింహారెడ్డి,ఇదే కార్యాలయంలో హార్టిజన్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న కొమ్మురి భరత్‌కు సంబంధించిన 2023 సంవత్సరం నెలసరి జీతానికి సంబంధించిన బకాయిల బిల్లును పాస్ చేయాలని జె.ఏ.ఓ.ను సంప్రదించగా, అందుకు ఆయన రూ.40వేలు లంచం ఇవ్వాలంటూ డిమాండ్ చేశాడని, అందుకు బాధితుడు కొమ్మురి భరత్ రూ.35వేలు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నట్లు డిఏస్పీ శ్రీధర్ తెలిపారు. ఈ విషయాన్ని బాధితుడు తమ కార్యాలయానికివచ్చి ఫిర్యాదు చేయడంతో, తమ అధికార సిబ్బంది రంగంలోకిదిగి, లంచం డబ్బులు తీసుకుంటున్న జె.ఏ.ఓ.ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్ని,అతన్ని అదుపులోకి తీసుకుని,రిమాండ్‌కు తరలించడం జరిగిందని డిఏస్పీ గంగసాని శ్రీధర్ తెలిపారు. ఈ కేసులో ఇన్‌స్పెక్టర్లు ఖాజా,మురళి మోహన్,జగన్ మోహన్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ జిల్లా గ్రంధాలయ సంస్థ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు కమిటీ అధ్యక్షులు శ్రీ . శివశంకర్ ఐఏఎస్ రిటైర్డ్ గారిన్ని కలసి సమాన పనికి సమాన వేతనము, సంవత్సరానికి 1000/- ఇంకరిమెంట్ మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రం సమర్పించారు.అధ్యక్షులు వారు ఈ వినతి పత్రానికి సానుకూలంగా స్పందించారు. కమిటీ అధ్యక్షులను కలిసిన వారిలో తెలంగాణ జిల్లా గ్రంధాలయ సంస్థ అవుట్ సోర్సింగ్ అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి సుగ్రీవ మరియు కార్యవర్గ సభ్యులు రాజేష్ వున్నారు..**ముషీరాబాద్ మేజర్ న్యూస్**..

# గుడిమల్కాపూర్ వీధి వ్యాపారుల షెడ్లను కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

## కూల్చివేతలను అడ్డుకున్న మజ్లీస్ పార్టీ ఎమ్మెల్యేలు







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గుడిమల్కాపూర్ మార్కెట్ ప్రధాన రోడ్డుకు ఇరువైపుల మార్కెట్ యార్డు గోడలకు అనుకుని వీధి వ్యాపారులు వేసుకున్న అక్రమ షెడ్లను శనివారం బల్దియా టౌన్ ప్లానింగ్ సర్కిల్ –12,13 ఏ.సి.పి.ల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నగర పోలీసుల సహకారం తీసుకుని బుల్‌డోజర్లతో కూల్చివేతలు చేపట్టారు. సమాచారం అందుకున్న కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ,నాంపల్లి ఏమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌తోపాటు పలువురు కార్పొరేటర్లు హుటాహు టీన వచ్చి, కూల్చివేతలను ఆపేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. అంతేగాక పోలీసులతోకూడ ఘర్షణకు దిగారు. దీంతో ఇక్కడి పరిస్థితి ఉద్రిక్తతతంగా మారింది. గత్యంతరం లేక బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలను అర్థాంతరంగా ఆపివేశారు.

# ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకం

**-ప్రధానోపాధ్యాయులు మహ్మద్ ఇలియాస్ -ఊరెళ్ల పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 2) ః ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమైనవని ఊరెళ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ ఇలియాస్ అన్నారు. మండల పరిధిలోని ఊరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో సమార్థవంతమైన నాయకుని ఎన్నుకోవడానికి ఎన్నికలు ఆయుధంలా పనిచేస్తాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమన్నారు. సాధారణ ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికల కమీషన్ నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాల మాధిరిగానే పాఠశాలలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులచే గత మూడు రోజుల నుంచి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకొని ఫలితాల వరకు ఉండే వివిధ దశలను విద్యార్థులు చాలా చక్కగా నిర్వర్తించారు. విద్యార్థులే ఎన్నికల అధికారులుగా, పోలీసు అధికారులుగా వ్యవహరించి ఎన్నికలు జరిపించారు. పాఠశాల మానిటర్ ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ఎన్నికల్లో మొత్తం 4విద్యార్థులు పోటీ పడగా 9వ తరగతి విద్యార్థి చరణ్‌తేజ్ 67ఓట్లతో విజయం సాధించాడు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉదయం ఓటింగ్ నిర్వహించి మధ్యాహ్నం కౌటింగ్ ప్రక్రియా నిర్వహించారు. మొత్తం 114ఓట్లు పోలయ్యాయి. 67ఓట్లతో చరణ్‌తేజ్ మొదటి స్థానంలో నిలువగా 29ఓట్లతో 8వ తరగతి విద్యార్థినీ సమీరాబేగం 2వ స్థానంలో నిలిచింది. ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రం అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు రాజు మాట్లాడుతూ.... ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఎన్నికల్లో గ్రామాల్లోని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో 100శాతం పోలింగ్ జరిగేటట్లు చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, ప్రకాష్‌రెడ్డి, చాముండేశ్వరి, అక్బర్, సుహాసీని ఉన్నారు.

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని అభినందించిన జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణా మీడియా అకాడమీ ఛైర్మెన్‌గా నియమితులైన సీనియర్ ఎడిటర్ కె. శ్రీనివాస్ రెడ్డిని, సీనియర్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు మధు వాకిటి, జె. రామకృష్ణ, ఎన్. రాధాకృష్ణ, కేశవరావు, ఎస్ అర్ సి తదితరులు బషీర్ బాగ్‌లో కలసి అభినందనలు తెలిపారు.

## నిరాశ పరచిన సీఎం సభ

దుద్దిళ్ళ శ్రీ పాద రావు జయంతి కార్య క్రమం లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు రవీంద్ర భారతి కి తరలి వచ్చారు.ఆడిటోరియం నిండి పోయింది.బైట రెట్టింపు జనాలు ఉన్నారు సిఎం రావడం తో బైట ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు నేతలను లోపలకు అనుమతించలేదు.దీంతో కార్య కర్తలు తీవ్ర నిరాశకు గురయ్యారు.:ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్

## వంగ రాములు గౌడ్ గొప్ప మానవతా వాది.

**★ సంస్మరణ సభలో భావోద్వేగానికి గురైన అంబాల నారాయణ గౌడ్.**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా, సమాజ సేవకుడిగా వంగ రాములు గౌడ్ చేసిన సేవలు మాటలతో చెప్పలేనివని గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ పేర్కొన్నారు. శనివారం దివంగత వంగా రాములు గౌడ్ సంస్మరణ సభ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన అభిమానులు జరిపారు. ఈ కార్యక్రమంలో అంబాల నారాయణ గౌడ్ తనతో ఉన్న అనుబంధాన్ని సభలో పంచుకున్నారు. తాను బ్రతికినన్ని రోజులు గొప్ప మానవతావాదిగా, గౌడ జాతికి పెద్దదిక్కుగా సేవలు అందించాలని కొనియాడారు. అకస్మాత్తుగా జరిగిన తన మరణం , బీసి మేధావులందరికీ తీరని లోటు అని ఆవేదన చెందారు. తనకు మార్గదర్శకునిగా, విపత్తుల సమయాల్లో సోదరినిగా తనతో ఉన్న అనుబంధం మాటల్లో వర్ణించలేని ఈ సందర్భంగా నారాయణ గౌడ్ వెల్లడించారు.

# గన్ పార్క్ అమరవీరుల విగ్రహానికి పాలాభిషేకం

**- రాష్ట్ర యుత యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన - మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 02): 11,062 పోస్టులతో మెగా డి. ఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ గన్ పార్క్ అమరవీరుల విగ్రహానికి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ.... నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపుతున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. గత బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. గతంలో ఆ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విడుదలైన డీఎస్సీ తరువాత ఇన్ని రోజుల తర్వాత నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించిందని అన్నారు. మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఇచ్చిన మాట ప్రకారం జూన్ రెండు నెలల నోటిఫికేషన్ విడుదల చేశారని మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని భారత రాష్ట్ర సమితిలో రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఆ పార్టీ ఓడిపోవడం ఖాయమని ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిన మోడీ ఈసారి ముఠా ములే సర్దుకోవడం ఖాయమని అన్నారు. మోడీ ప్రైవేట్ పరం చేసిన ప్రభుత్వ రంగ సంస్థలను మళ్లీ ప్రభుత్వ పరం చేస్తామని అసెంబ్లీ ఎదుట ఉన్న గన్ పార్క్ అమరవీరుల విగ్రహానికి నివాళి అర్పించి పాలాభిషేకం చేసి ప్రతిజ్ఞ చేశారు.

# ప్రజా శ్రేయస్సుకోసం నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి....**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికోసం మాజీ స్పీకర్ స్వర్గీయ డి. శ్రీపాదరావు అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తిఅని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి శ్లాఘించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు పి. కదిరవన్, డి.డి.సోషల్ వెల్ఫేర యాదయ్య,బి.సి. డబ్ల్యు. ఓ. జి. ఆశన్న,రమేష్, ఏ.వో. సదానందం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. –

# రోడ్డు పనులను పరిశీలించిన మేయర్ పారిజాత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 02): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ....పనులు త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎం సి కార్పొరేటర్ యాతం పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ గౌడ్, అఫ్జల్ మహమ్మద్, రాముగౌడ్, కాలనీవాసులు కార్యకర్తలు, అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో ప్రారంభమైన సోయా ఎక్సలెంట్ సెంటర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: యుఎస్ సోయాబీన్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్ భారతదేశంలో సోయా ఎక్సలెన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ఇది భారతీయ ఆహార, వ్యవసాయ రంగాలకు మద్దతు ఇవ్వడానికి ప్రారంభ వృత్తి, మధ్య తరగతి ప్రొటీన్ నిపుణులను లక్ష్యంగా చేసుకుంది. ఈసందర్భంగా యూఎస్ఎస్ ఈసీ దక్షిణాసియా అండ్ సబ్–సహారా ఆఫ్రికా ప్రాంతీయ డైరెక్టర్ కెవిన్ రోఫ్కి మాట్లాడుతూ యునైటెడ్ స్టేట్స్, భారత దేశం దశాబ్దాల ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించి ఉన్న ట్రాక్ రికార్డ్‌ను కలిగి ఉన్నాయన్నారు. ఈ రంగాలలో ఏరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, టెక్నాలజీ, కోర్సు వ్యవసాయం ఉన్నాయి. ఏదేమైనప్పటికీ భారతదేశం ఎస్ఈసీ ప్రారంభం సహకారానికి మించినది, ఇది ఆర్థిక వృద్ధికి, నైపుణ్యాల అభివృద్ధికి, వ్యవసాయ వ్యాపారంలో సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉత్ప్రేరకంగా ఉంటుందని భావిస్తున్నామన్నారు. భారతదేశంలో ఎస్ఈసీని నెలకొల్పడం ద్వారా క్లిష్టమైన పరిజ్ఞానం, యాక్సెస్, అవసరమైన నైపుణ్యాల శిక్షణతో భారత దేశపు యువ శ్రామిక శక్తిని శక్తివంతం చేయడంలో తాము నిర్ణయాత్మక అడుగు వేస్తామని తెలిపారు...